




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 12 ఆదివారం | జనవరి 202 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 117

Navabhoomi daily fallows..







# ప్రాణాలు తీసిన సెల్ఫీ

- సిద్ధిపేట జిల్లాలో విషాదంగా మారిన విహారయాత్ర
- కొండ పోచమ్మ ప్రాజెక్టులో మునిగి ఐదుగురు మృతి
- ఈ ఐదుగురు ముషీరాబాద్,ఖైరతాబాద్ వాసులే
- సంక్రాంతి సెలవుల్లో ఆటవిడుపునకు విహారయాత్ర
- అంతా 20 ఏళ్లలోపు వారే..ఇద్దరిని కాపాడిన స్థానికులు

2




సిద్ధిపేట-నవభూమిబ్యూరో

సంక్రాంతి సెలవుల వేళ తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సెలవులొచ్చాయని సరదాగా సిద్దిపేటలో ఉన్న కొంచపోచమ్మ సాగర్ ప్రాజెక్టు అందాలు వీక్షిద్దామని వెళ్లిన యువకులు జలసమాధి అయ్యారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్, ఖైరతాబాద్ ప్రాంతాలకు చెందిన ఏడుగురు యువకులు కొండపోచమ్మ సాగర్‌కు వెళ్లగా.. ప్రమాదవశాత్తు అందులో మునిగిపోయి ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల సహాయంతో ఇద్దరు యువకులు ప్రాణాలతో బయటపడ్డారు. కొండపోచమ్మ సాగర్ ప్రమాదం సిద్దిపేటలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా విహారానికని వెళ్తే.. అది కాస్త తీరని విషాదంగా మారింది. కొండపోచమ్మ సాగర్‌కు విహారానికి వెళ్లిన ఐదుగురు యువకులు.. సెల్ఫీ కోసం నీళ్లలో దిగగా.. ప్రమాదవశాత్తు అందులో గల్లంతయ్యారు. ఈ ప్రమాదంలో ఐదుగురు యువకులు ప్రాణాలు వదిలారు. కాగా.. ఇద్దరు యువకులను స్థానికులు కాపాడటంతో.. ప్రాణాలతో బయటపడ్డారు. యువకులంగా.. హైదరాబాద్ ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన వారని పోలీసులు గుర్తించారు. యువకులంతా 20 ఏళ్ల లోపువారేనని గుర్తించారు. సంక్రాతి సెలవులు రావటంతో.. హైదరాబాద్ ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన ధనుష్, లోహిత్, చీకట్ల దినేశ్వర్, సాహిల్, జతిన్, మృగాంక్, ఇబ్రహీం.. ఏడుగురు స్నేహితులు కలిసి.. సిద్దిపేటలో ఉన్న కొండ పోచమ్మ సాగర్ ప్రాజెక్టును చూసేందుకు వచ్చారు. ఈ క్రమంలో.. కొండపోచమ్మ సాగర్ అందాలు ఆస్వాదిస్తూ.. నీళ్లలోకి దిగారు. నీళ్లలో కాసేపు ఆనందంగా కేరింతలు కొట్టారు. లోపలికి దిగి సెల్ఫీలు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో.. ప్రమాదవశాత్తు నీళ్లలో మునిగిపో యారు. అయితే.. యువకులకు ఈత రాకపో వటంతో ఒకరి చేతు ఒకరు గట్టిగా పట్టుకోవ

# 'గేమ్ ఛేంజర్'కు షాక్!

- టికెట్ ధరల పెంపు రద్దు, బెనిఫిట్ షోలు కూడా
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- తెలంగాణలో తెల్లవారు జామున స్పెషల్‌షోలకు నో
- ఆరోగ్యం,భద్రత దృష్ట్యా స్పెషల్ షోలకు అనుమతిలేదు
- హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం



హైదరాబాద్-నవభూమిబ్యూరో

హీరో రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' కు షాక్ తగిలింది. ఈ సినిమా టికెట్ ధరల పెంపు ఉత్తర్వులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. టికెట్ ధరల పెంపు విషయంలో సినిమాకు ఇచ్చిన వెసులుబాటును ఉపసంహరించుకున్నట్లు ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు 'గేమ్ ఛేంజర్' టికెట్ ధరల పెంపు, అదనపు షోలకు ఇచ్చిన అనుమతిని వెనక్కి తీసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణలో ఇక నుంచి తెల్లవారుజామున స్పెషల్ షోలకు అనుమతి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా సినిమాల స్పెషల్ షోలకు అనుమతి ఇవ్వబోమని ఉత్తర్వుల్లో తెలంగాణ సర్కారు స్పష్టం చేసింది. 'గేమ్ ఛేంజర్' చిత్ర బృందం విజ్ఞప్తి మేరకు సినిమా టికెట్ ధరల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం మొదట అనుమతి ఇచ్చింది. సినిమా విడుదలైన శుక్రవారం రోజున ఉదయం 4 గంటల నుంచి 6 షోలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, సినిమా విడుదల రోజు సింగిల్ స్క్రీన్స్‌లో అదనంగా రూ. 100, మల్టీప్లెక్సుల్లో రూ. 150 పెంచుకునేందుకు, నవరి 11 నుంచి 19 వరకు 5 షోలకు సింగిల్ స్క్రీన్స్‌లో రూ. 50, మల్టీప్లెక్సుల్లో రూ. 100 పెంచుకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. యితే, తాజాగా హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ ఉత్తర్వులను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గేమ్ ఛేంజర్' శుక్రవారం విడుదలైన విషయం తెలిసిందే. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మించారు. కాగా, మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకున్న ఈ సినిమా మొదటి రోజు భారీగా వసూళ్లను రాబట్టింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా సుమారు రూ.186 కోట్లు వసుళ్లు సాధించినట్లు నిర్మాణ సంస్థ ఓ స్పెషల్ పోస్టర్‌ద్వారా వెల్లడించింది.

## తెలంగాణలోకి

# కొత్త మద్యం బ్రాండ్లు!

- సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- మందు కంపెనీల ఎంపికకు పారదర్శకత
- నిబంధనలకు అనుగుణంగా అనుమతి
- కొత్త బ్రాండ్ల సరఫరాకు సులభతర వాణిజ్య విధానం
- కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదన్న సీఎం
- పొరుగురాష్ట్రాల్లో బీర్ల ధరల పరిశీలన
- హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణయ కమిటీ (ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ) నివేదిక ప్రకారమే ధరల పెంపు

2





హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు ముందుకొచ్చే కంపెనీలను ఎంపిక చేసేందుకు పారదర్శక విధానం పాటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులను తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేసి, కనీసం నెల రోజుల నిర్ణీత గడువు ఇవ్వాలని ముఖ్యమంత్రి చెప్పారు. కొత్త కంపెనీలను అనుమతించే విషయంలో నిబంధనలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఆ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సమీక్షించారు. ఇప్పటికే తెలంగాణ బివరేజెస్ కార్పొరేషన్‌కు సరఫరా చేస్తున్న కంపెనీలు కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ చెప్పారు. ఆయా కంపెనీలు తమ బ్రాండ్ల పేర్లతో దరఖాస్తు చేసుకోవాలని, కంపెనీల నాణ్యత ప్రమాణాలు, సరఫరా సామర్థ్యం పరిశీలించి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరగాలని చెప్పారు. ఇటీవల

## అల్లు అర్జున్‌కు

# మరో భారీ ఊరట

- ప్రతి సండే చిక్కడపల్లి పీఎస్‌కు హాజరు కావాలనే షరతు నుంచి బన్నీకి మినహాయింపు
- భద్రతా కారణాల దృష్ట్యా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరిన అల్లు అర్జున్
- బన్నీ అభ్యర్థన మేరకు ఈ షరతు నుంచి మినహాయింపు ఇచ్చిన నాంపల్లి కోర్టు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

గతేడాది డిసెంబర్ 4న 'పుష్ప-2: ది రూల్' ప్రీమియర్ షో సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన కేసులో హీరో అల్లు అర్జున్‌కు మరో ఊరట లభించింది. ప్రతి ఆది వారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వ్యక్తిగతంగా హాజరు కావాలనే షరతు నుంచి బన్నీకి నాంపల్లి కోర్టు

# ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

- గంజి కవితపై అవినీతి ఆరోపణలు
- ఆమె అక్రమాలపై లేఖ విడుదల చేసిన సొంత శాఖ సిబ్బంది
- సమగ్ర విచారణ తర్వాత ఆమెను సస్పెండ్ చేసే అవకాశం

నల్లగొండ-నవభూమిబ్యూరో



నల్గొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ గంజి కవితపై వేటు పడింది.

# బకాయిల విడుదల

- సంక్రాంతి పండగ వేళ వివిధ వర్గాలకు ఏపీసీఎం చంద్రబాబు గుడ్ న్యూస్
- విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు, చిరు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన
- మొత్తం బకాయిలు చెల్లించేందుకు వేల కోట్ల విడుదలకు గ్రీన్ సిగ్నల్..
- రూ.6,700 కోట్ల పెండింగ్ నిధుల విడుదలకు సీఎం చంద్రబాబు ఆమోదం



అమరావతి-నవభూమిబ్యూరో

సంక్రాంతి పండగ వేళ వివిధ వర్గాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. సంక్రాంతి కానుకగా విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు, చిరు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన మొత్తం బకాయిలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

సంక్రాంతి పండగ వేళ వివిధ వర్గాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. సంక్రాంతి కానుకగా విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు, చిరు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన మొత్తం బకాయిలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు వారికి చెల్లించాల్సిన రూ.6,700 కోట్ల పెండింగ్ నిధుల విడుదలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపినట్లు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్థిక శాఖ స్థితిగతులు, పెండింగ్ బిల్లుల విడుదలపై మంత్రి పయ్యావుల, అధికారులతో చర్చించారు. ఈ మేరకు విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసులకు శుభవార్త చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎఫ్ కింద రూ.519 కోట్లు, పోలీసులకు సరెండర్ లీవ్ బకాయిల్లో ఒక ఇన్‌స్టాల్మెంట్ రూ.214 కోట్లు, సీపీఎస్‌కు సంబంధించిన రూ.300 కోట్లు, టీడీఎస్ కింద రూ.265 కోట్లు చెల్లించేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని మంత్రి పయ్యావుల తెలిపారు. ఉద్యోగులకు మొత్తంగా రూ. 1,300 కోట్లు విడుదల చేయనున్నట్లు పయ్యావుల వెల్లడించారు. ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.788 కోట్ల బకాయిలు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.10 లక్షల లోపు బిల్లులు ఉన్న 26 వేల మంది చిరు కాంట్రాక్టర్లు రూ.586 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి శుభవార్త చెప్పారు. అమరావతి రైతులకు కౌలు బకాయిలు రూ.241 కోట్లు చెల్లిస్తున్నట్లు మంత్రి పయ్యావుల ప్రకటించారు. చిరు వ్యాపారులు 6 వేల మందికి లబ్ధి చేకూరేలా రూ.100 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.500 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.500 కోట్లు విడుదల చేసేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన రూ.10 లక్షల కోట్ల బకాయిలు తీర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా సీఎం ఆలోచనలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ నడవాల్సిన వ్యవస్థ ఎక్కడా ఆగకుండా జాగ్రత్త పడుతున్నట్లు చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో కింద పడిపోయిన ఏపీ అభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని మంత్రి పయ్యావుల చెప్పారు.

# రూ.55 కే పెట్రోల్, డీజిల్!

- ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం...
- కేవలం దివ్యాంగులకు మాత్రమే సబ్సిడీ
- 3 చక్రాల మోటరైజ్డ్ వెహికల్ ఉన్న దివ్యాంగులకు ఈ ప్రయోజనం
- ఈ ప్రయోజనానికి దరఖాస్తు చేయాలి




అమరావతి-నవభూమిబ్యూరో

రూ.55కే పెట్రోల్, డీజిల్! గత దశాబ్ద కాలంలో కేంద్రంలోని ఎన్డీయే కూటమి పాలనలో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్న సంగతి తెలిసిందే గత దశాబ్ద కాలంలో కేంద్రంలోని ఎన్డీయే కూటమి పాలనలో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే ఆలోచన మోడీ సర్కార్ చేయడం లేదని అంటున్నారు. ఈ సమయంలో ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. నూతన సంవత్సరంలో ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా... ప్రస్తుతం పెట్రోల్ ధర ఏపీలో సుమారు రూ.110 ఉండగా.. డీజిల్ ధర దాదాపు రూ.98 ఉన్న పరిస్థితి. ఈ సమయంలో ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇందులో భాగంగా... ఏపీలోని కూటమి ప్రభుత్వం సబ్సిడీపై పెట్రోల్, డీజిల్ అందించేందుకు సిద్ధమైంది. లీటర్ పెట్రోల్, లీటర్ డీజిల్ కేవలం రూ.55 లకే అందించనున్నట్లు ప్రకటించింది. అయితే... ఈ ఆఫర్ వాహనదారులు అందరికీ కాదు.. కేవలం దివ్యాంగులకు మాత్రమే అని తెలిపింది! వీళ్లకు మాత్రమే పైన చెప్పుకున్న ధరకు ఏపీలో పెట్రోల్, డీజిల్ వస్తుంది. దీనికోసం ఆయా జిల్లాల్లోని దివ్యాంగులు సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మూడు చక్రాల మోటరైజ్డ్ వెహికల్ కలిగిన దివ్యాంగులు ఈ ప్రయోజనాన్ని పొందవచ్చు. ఇలా పెట్రోల్, డీజిల్ ధరలపై 50 శాతం రాయితీ ఇస్తున్న సబ్సిడీ పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాలకూ రూ.26 లక్షలు కేటాయించినట్లు కథనాలొస్తున్నాయి! ఈ రాయితీ పొందాలనుకునే వారు బంకుల నుంచి పెట్రోల్, డీజిల్ కు సంబంధించిన బిల్లులు తప్పకుండా సమర్పించాల్సి ఉంటుంది. ఆ తర్వాత దీనికి సంబంధించిన సబ్సిడీ డబ్బులు సదరు దివ్యాంగుల బ్యాంక్ అకౌంట్లో ప్రభుత్వం జమ చేస్తుంది. వీరు ప్రభుత్వం తెలిపిన ధృవీకరణ పత్రాలతో ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఇందులో.. 2హెచ్పీ వాహనం అయితే నెలకు 15 లీటర్లు, అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉండే వాహనం అయితే నెలకు 25 లీటర్ల వరకూ రాయితీ పొందే అవకాశం ఉంటుంది.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- అమెరికా తర్వాత భారత్‌కే ఎక్కువ అవకాశం
- ఐఎంఎఫ్ ఎండీ క్రిస్టాలినా జార్జివా వ్యాఖ్యలు
- చైనాలో ఆర్థిక ద్రవ్యోల్బణం..వైరస్‌తో పలుసవాళ్లు
- ఈ క్రమంలో భారత్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం

2



అమరావతి-నవభూమిబ్యూరో

2025లో భారత ఆర్థిక వ్యవస్థపై.. ఐఎంఎఫ్ ఎండీ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇందులో భాగంగా... ప్రపంచవ్యాప్తంగా కూడా అమెరికా అనుసరించే వాణిజ్య విధానం ఆధారంగా కొంత అనిశ్చితి ఉంటుందని ఎండీ వ్యాఖ్యానించారు. త్వరలో అమెరికా తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారే అవకాశం ఉందని చెప్పుకుంటున్న వేళ.. ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) నుంచి ఓ కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... ప్రపంచవ్యాప్తంగా కూడా అమెరికా అనుసరించే వాణిజ్య విధానం ఆధారంగా కొంత అనిశ్చితి ఉంటుందని ఎండీ వ్యాఖ్యానించారు. అమెరికా అనుసరించే వాణిజ్య విధానం ఆధారంగా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో కొంత అనిశ్చితి ఉంటుందని చెప్పిన ఐఎంఎఫ్ ఎండీ క్రిస్టాలినా జార్జివా... ఈ ఏడాది భారత ఆర్థిక వ్యవస్థ కొంచెం బలహీనమయ్యే అవకాశం ఉందని అన్నారు. తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... ఆర్థిక వృద్ధిలో తాము ఊహించిన అగ్రరాజ్యం అమెరికా కొంచెం మెరుగ్గా ఉండే అవకాశం ఉంది అని చెప్పిన క్రిస్టాలినా జార్జివా... యూరోపియన్ యూనియన్ మాత్రం ప్రస్తుతం ఉన్న స్థాయికే పరిమితం కావొచ్చని తెలిపారు. ఈ

## ఢిల్లీ లిక్కర్ పాలసీ వల్ల

# రూ.2,026 కోట్లు నష్టం

- 2021లో కొత్త లిక్కర్ పాలసీ తీసుకువచ్చిన ఢిల్లీ ప్రభుత్వం
- లిక్కర్ పాలసీలో అవినీతి జరిగినట్టు ఆరోపణలు
- దర్యాప్తు చేస్తున్న సీబీఐ, ఈడీ
- తాజాగా కాగ్ నివేదికలో అంశాలు ఇవేనంటూ కథనాలు


2




అమరావతి-నవభూమిబ్యూరో

వివాదాస్పద ఢిల్లీ లిక్కర్ పాలసీపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక తాజాగా లీక్ అయినట్టు తెలుస్తోంది. లీకైన వివరాల మేరకు... లిక్కర్ పాలసీలో అవకతవకల కారణంగా ప్రభుత్వానికి రూ.2,026 కోట్ల నష్టం వాటిల్లిందని కాగ్ పేర్కొంది. మద్యం లైసెన్సుల జారీలో అక్రమాలు జరిగాయని, నిపుణుల కమిటీ సిఫారసులను పక్కనబెట్టారని వివరించింది. టెండర్లలో బిడ్డింగ్ వేసిన కంపెనీల ఆర్థిక పరిస్థితిని ఎలాంటి పరిశీలన చేయలేదని తెలిపింది. నష్టాల్లో ఉన్న కంపెనీలకు కూడా బిడ్లు వేసే అవకాశం కల్పించారని, పైగా ఆ కంపెనీల లైసెన్సులను కూడా పునరుద్ధరించారని కాగ్

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ ఆదివారం 12 । జనవరి । 2025

## రాజ్ ఠాక్రే స్నేహితుడు.. ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదు: దేవేంద్ర ఫడ్నవీస్



**ముంబై – నవభూమి:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఎన్ఎస్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే తమకు స్నేహితుడని తెలిపారు. అయితే శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన ఠాక్రేలతో బీజేపీ సంబంధం గురించి మీడియాతో దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడారు. 'గతంలో ఉద్ధవ్ ఠాక్రే హితుడు. ఇప్పుడు రాజ్ ఠాక్రే ఒక స్నేహితుడు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శత్రువు కాదు' అని అన్నారు.కాగా, అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఉద్ధవ్ ఠాక్రేను కలవడం గురించి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ వివరణ ఇచ్చారు. ప్రతీకార రాజకీయాలకు తాను పాల్పడనని తెలిపారు. అందరి నాయకులతో సానుకూలంగా వ్యవహరిస్తానని అన్నారు.మరోవైపు ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ఇటీవల ఆర్ఎస్ఎస్‌ను ప్రశంసించడంపై దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. ఆయన చాలా తెలివైన వారని అన్నారు. ప్రతిపక్షాలు ప్రచారం చేసిన అబద్ధాలను ఆర్ఎస్ఎస్ ఎలా అధిగమించిందో అన్నది అనుభవజ్ఞుడైన ఆ నేత గ్రహించారని తెలిపారు. శరద్ పవార్, అజిత్ పవార్ తిరిగి కలుస్తారన్న ఊహాగానాలపై మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చని అన్నారు.

## రమేశ్ బిధూరీయే బీజేపీ సీఎం అభ్యర్థి..
## రెండు రోజుల్లో ప్రకటన : అర్వింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ–నవభూమి:** ఇటీవల ఢిల్లీ సీఎం అతిషి సింగ్ గురించి, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంం కాగాంధీ గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రమేశ్ బిధూరీ నే బీజేపీ తన సీఎం అభ్యర్థిగా ప్రకటించనుందట. ఈ విషయాన్ని ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. రాబోయే ఒకటి రెండు రోజుల్లో బీజేపీ తన సీఎం అభ్యర్థిగా రమేశ్ బిధూరీ పేరును అధికారికంగా ప్రకటించనున్నట్లు తమకు సమాచారం ఉన్నదని కేజ్రీవాల్ చెప్పారు.'బీజేపీ సీఎం అభ్యర్థిగా ప్రకటితం కాబోతున్న రమేశ్ బిధూరీకి నా అభినందనలు. అయితే ఆయన ఒక ఎంపీగా ఢిల్లీ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలి. ఢిల్లీ పట్ల ఆయనకున్న విజన్ ఏమిటో వెల్లడించాలి. ఆయన పేరును బీజేపీ అధికారికంగా ప్రకటించిన తర్వాత ఢిల్లీ ప్రజల ముందు బీజేపీ, ఆప్ సీఎం అభ్యర్థుల మధ్య చర్చ జరగాలి' అని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. కాగా ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఫలితాలు వెల్లడించనున్నారు.

## చలికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోండి..
## జర్నలిస్టులకు ప్రధాని మోదీ సూచన



**న్యూఢిల్లీ–నవభూమి:** జర్నలిస్ట్ మిత్రులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక సూచన చేశారు. ప్రస్తుతం చలికాలం దృష్ట్యా అనారోగ్యం బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.శుక్రవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌కు హాజరయ్యేందుకు వచ్చిన ప్రధాని మోదీ.. కారు దిగి నేరుగా జర్నలిస్టుల వద్దకు వెళ్లారు. అక్కడ ఉన్న జర్నలిస్టులతో మాట్లాడారు. ముందుగా వారందరికీ నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ చలికాలంలో మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి అంటూ సలహా ఇచ్చారు. అనారోగ్యం బారిన పడకుండా తలను కప్పుకోండి అంటూ సూచించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## అస్సాం బొగ్గు గని నుంచి
## 3 మృతదేహాల వెలికితీత..
## కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్




**గౌహతి–నవభూమి:** వరదలు ముంచెత్తిన అస్సాంలోని బొగ్గు గని నుంచి మరో మూడు మృతదేహాలను వెలికితీశారు. దీంతో ఆ బొగ్గు గనిలో చిక్కుకున్న కార్మికుల్లో మరణించిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. మిగతా వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. జనవరి 6న దిమా హసావో జిల్లా ఉమ్రాంగ్సోలోని బొగ్గు గనిలోకి అకస్మాత్తుగా వరద నీరు చేరింది. అస్సాం-మేఘాలయ సరిహద్దు సమీపంలోని పాడుబడిన 340 అడుగుల లోతైన ఈ 'ఎలుక రంధ్రం' గనిలో 9 మంది కార్మికులు చిక్కుకున్నారు. రెస్క్యూ బృందం, ఆర్మీ డైవర్లు కలిసి వారిని రక్షించేందుకు ఆరు రోజులుగా ప్రయత్నిస్తున్నారు.
కాగా, శనివారం ఉదయం తొలుత ఒక మృతదేహాన్ని రెస్క్యూ సిబ్బంది వెలికితీశారు. కలమతి గ్రామానికి చెందిన 27 ఏళ్ల లిజెన్ మాగర్‌గా మృతుడ్ని గుర్తించారు. అనంతరం మరో రెండు మృతదేహాలను బయటకు తీశారు. అయితే ఇద్దరి మృతులను ఇంకా గుర్తించలేదు.
మరోవైపు నేపాల్‌కు చెందిన గంగా బహదూర్ శ్రేష్ఠ మృతదేహాన్ని బుధవారం వెలికితీశారు. దీంతో బొగ్గు గనిలో చిక్కుకున్న 9 మంది కార్మికుల్లో ఇప్పటి వరకు నలుగురు మరణించారు. మరో ఐదుగురు కార్మికుల కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. నీటిని తోడితేగాని పూర్తిస్థాయిలో సహాయక చర్యలు సాధ్యం కావని అధికారులు పేర్కొన్నారు. 12 ఏళ్ల కింద వదిలేసిన ఈ బొగ్గు గనిలో అక్రమ తవ్వకాలకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## అమెరికాలో విచిత్రమైన పరిస్థితి
### ఓవైపు కార్చిచ్చు... మరోవైపు మంచు తుపాను!

**లాస్ ఏంజెలిస్–నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా ప్రకృతి వైపరీత్యాలతో అతలాకుతలం అవుతోంది. ప్రస్తుతం అమెరికాలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. దేశంలో ఒక భాగంలో కార్చిచ్చు దహించి వేస్తుంటే, మరో భాగంలో మంచు తుపాను కమ్మేసింది. అమెరికాలోని దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర మంచు తుపాను పంజా విసురుతోంది. భారీగా మంచు కురుస్తుండడంతో ప్రయాణాలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. 3 వేలకు పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. వేల సంఖ్యలో విమానాలు ఆలస్యంగా ప్రయాణిస్తున్నాయి. అట్లాంటా ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులోని ఐదు రన్ వేలను మూసివేశారు. తాజా పరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉన్నాయని, 1100 విమాన సర్వీసులను నిలిపి వేసినట్టు డెల్టా ఎయిర్ లైన్స్ వెల్లడించింది. అటు డాలస్‌లోని ఫోర్ట్ వర్త్ ఎయిర్ పోర్టు, నార్త్ కరోలినాలోని చార్లోటే డగ్లస్ ఎయిర్ పోర్టులోనూ ఇంచుమించు ఇలాంటి దృశ్యాలే కనిపించాయి. ఈ రెండు ఎయిర్ పోర్టుల నుంచి 1,200 విమాన సర్వీసులు రద్దయ్యాయి.మంచు తుపాను కారణంగా అమెరికాలో ఇప్పటిదాకా ఐదుగురు మరణించారు. అమెరికాలోని మధ్య భాగాలు, తూర్పు రాష్ట్రాల్లో చాలాచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో మైనస్ 18 డిగ్రీల సెల్సియస్‌లకు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

# అస్సాంలో తొలి హెచ్ఎంపీవీ వైరస్ నిర్ధారణ.. 10 నెలల చిన్నారికి




**న్యూఢిల్లీ–నవభూమి:** లక్షలాది మంది ప్రాణాలు తీసిన కోరనా వైరస్‌కు పుట్టినిల్లు అయిన చైనాలో ఇటీవలే మరో కొత్త రకం వైరస్ పుట్టుకొచ్చింది. దేశ వ్యాప్తంగా ప్రజలను పీడిస్తున్న ఈ హ్యూమన్ మోటాన్యూమోవైరస్ క్రమక్రమంగా భారత్‌లోనూ వ్యాప్తి చెందుతోంది. తాజాగా అస్సాంలోనూ %తొలి కేసు నమోదు అయింది. గతంలో ఇక్కడ ఈ కేసులు చాలానే వెలుగు చూసినప్పటికీ ఈ సీజన్‌లో మాత్రం ఇదే తొలికేసు. ప్రస్తుతం 10 నెలల చిన్నారికి ఈ వ్యాధి సోకగా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అయితే ఆ బుజ్జాయి ఆరోగ్యం ఎలా ఉందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.అస్సాంకు చెందిన ఓ 10 నెలల చిన్నారికి ఇటీవలే జ్వరం వచ్చింది. చలి సంబంధిత సమస్యలతో బుజ్జాయి బాధ పడుతుండగా... విషయం గుర్తించిన తల్లిదండ్రులు చిన్నారిని దిబ్రూఘర్‌లోని అస్సాం మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చేర్పించారు. ఈక్రమంలోనే పరీక్షలు చేసిన వైద్యులు చిన్నారికి వైరస్ సోకినట్లుగా నిర్ధారించారు. అయితే ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగానే ఉందని, చికిత్స కొనసాగిస్తున్నామని ఆస్పత్రి సూపరింటెండెంట్ ధ్రుబజ్యోతి భుయాన్ వెల్లడించారు.
ఇది సాధారణ వైరస్ అని ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అస్సాం వైద్యులు వివరిస్తున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగైన తర్వాత ఆమెను డిశ్చార్జ్ చేస్తామని వెల్లడించారు. అయితే 2014 సంవత్సరం నుంచి దిబ్రూగఢ్ జిల్లాలో మొత్తం 110 కేసులు గుర్తించినట్లు ఐసీఎమ్ఆర్ రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ వెల్లడించింది. అయితే ఈ సీజన్‌లో మాత్రం ఎవరూ ఈ వైరస్ సోకి ఆస్పత్రులకు రాలేదని.. ఈ 10 నెలల చిన్నారే తొలి కేసు అంటూ వివరించారు.
ఇదంతా ఇలా ఉండగా.. వైరస్ వృద్ధులు, చిన్నారులపైనే ప్రభావం చూపిస్తోంది. ఇటీవలే గుజరాత్‌కు చెందిన ఓ 80 ఏళ్ల వృద్ధుడికి ఈ వ్యాధి సోకింది. దేశ వ్యాప్తంగా మొత్తం 9 మంది చిన్న పిల్లలకు సోకగా.. ఓ వృద్ధుడు వీరికి తోడయ్యాడు. ఇలా భారత దేశం అంతటా 10 కేసులు నమోదు అయ్యాయి.
వైరస్ సంక్రమించిన వారందరిలో సాధారణంగా దగ్గు, ముక్కు దిబ్బడ, ముక్కు కారడం, గొంతు నొప్పి, శ్వాస ఆడకపోవడం, జ్వరం, అలసట వంటి సాధారణ లక్షణాలే కనిపిస్తున్నాయి. దీని వల్ల పెద్దగా ప్రమాదం ఏమీ లేకపోయినా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే చిన్నారులను మాత్రం జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## మోదీ-మెలానీ స్నేహం.. మెలోడీ మీమ్స్‌పై ప్రధాని ఏం చెప్పారంటే?



**న్యూఢిల్లీ–నవభూమి:** సోషల్ మీడియాలో ప్రధాని మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ మధ్య మీమ్స్ మనం తరచూ చూస్తూనే ఉన్నాం. అయితే సోషల్ మీడియాలో మెలోడీ పేరుతో మోదీ-మెలోనీ మీమ్స్ వైరల్ అవుతుండటంతో తాజాగా ప్రధాని మోదీని పాడ్‌కాస్ట్‌లో అడగ్గా.. దానిపై స్పందించారు. ఇంతకీ మెలోనీ గురించి ఏం ప్రశ్న అడిగారు. దానికి ఆయన ఏం సమాధానం ఇచ్చారు. మెలోడీ మీమ్స్‌పై మోదీ చెప్పిన విషయాలు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నారు. జిరోదా కో ఫౌండర్ నిఖిల్ కామత్ నిర్వహించిన పీపుల్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ.. తన బాల్యం నుంచి ఇప్పటివరకు జరిగిన సంఘటనలను ప్రస్తావించారు. రాజకీయంగా ఎదిగిన తీరు.. తన జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను ఇందులో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఈ పాడ్‌కాస్ట్ ఫుల్ ఇంటర్వ్యూ విడుదల కాగా.. అందులో అనేక అంశాలపై నిఖిల్ కామత్ ప్రశ్నించగా.. వాటికి ప్రధాని మోదీ సమాధానాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ స్నేహంపై.. మెలోడీ పేరుతో వైరల్ అయ్యే మీమ్స్ గురించి నిఖిల్ కామత్ పరోక్షంగా ప్రస్తావించారు. వాటికి ప్రధాని మోదీ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై నిఖిల్ కామత్ తెలివిగా అడిగిన ప్రశ్నలకు ప్రధాని మోదీ అంతకుమించిన తెలివితో సమాధానాలు ఇచ్చారు. తనకు ఇష్టమైన ఆహారం పిజ్జా అని.. ఆ పిజ్జా అనేది ఇటలీ నుంచి వచ్చిందని నిఖిల్ కామత్ అన్నారు. అయితే మీకు ఇటలీ గురించి చాలా తెలుసు అని ప్రజలు అంటున్నారని ప్రధాని మోదీని అడిగారు. అయితే ఇటలీ గురించి ఏదైనా చెప్పాలనుకుంటున్నారా.. అని నవ్వుతూ అడిగారు. అయితే మీరు ఈ మెలోడీ మీమ్స్ చూడలేదా అని ప్రధాని మోదీని అడగ్గా.. ఆయన సమాధానం ఇచ్చారు. తాను అలాంటి మీమ్స్ చూడలేదని.. అలాంటివి జరుగుతూనే ఉంటాయని.. అందులో పడి తాను తన విలువైన సమయాన్ని వృథా చేసుకోలేను అని ప్రధాని మోదీ సమాధానం ఇచ్చారు.
ఇక ఆ తర్వాత ఈ చర్చను ప్రధాని మోదీ ఆహారం గురించి మళ్లించారు. తాను అంత భోజనప్రియుడిని కాదని.. అందుకే తనకు ఏం వడ్డించినా.. అది ఏ దేశంలో అయినా తాను భోజనాన్ని ఆస్వాదిస్తానని ప్రధాని పేర్కొన్నారు. తనను రెస్టారెంట్‌కు తీసుకువెళ్లి మెనూ ఇచ్చి.. అందులో ఏ ఐటెం ఎంచుకోవాలని అడిగితే.. తాను సెలెక్ట్ చేయలేకపోవడం తన దురదృష్టం అని నరేంద్ర మోదీ తెలిపారు. ఇక మీరు ఎప్పుడైనా రెస్టారెంట్‌కి వెళ్లారా.. అని నిఖిల్ కామత్ ప్రశ్నించగా.. తాను రెస్టారెంట్‌కు వెళ్లి చాలా సంవత్సరాలు అయిందని.. ఇప్పుడు వెళ్లడం లేదని ప్రధాని మోదీ వివరించారు.

## రైల్వేస్టేషన్‌లో కూలిన ప్రవేశద్వారం పైకప్పు.. శిథిలాల కింద చిక్కుకున్న పలువురు కూలీలు..




**న్యూఢిల్లీ–నవభూమి:** రైల్వేస్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న ప్రవేశ ద్వారం పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. దాంతో నిర్మాణ పనులు చేస్తున్న పలువురు కూలీలు శిథిలాల కింద చిక్కుకున్నారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే రెస్క్యూ టీమ్స్ హుటాహుటిన అక్కడికి చేరుకున్నాయి. సహాయక చర్యలు మొదలుపెట్టాయి. శిథిలాల కింది చిక్కుకున్న 11 మందిని వెలికితీశాయి. వారికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆస్పత్రికి తరలించాయి.
వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. శిథిలాల కింద చిక్కుకుని ఉన్న మిగతా కూలీలను రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రెస్క్యూ టీమ్స్‌తోపాటు స్థానిక అధికారులు, పోలీసులు ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ రైల్వేస్టేషన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై యూపీ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ స్పందించారు.ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని సీఎం యోగి చెప్పారు. వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి తక్షణమే అవసరమైన మెడికల్ ట్రీట్‌మెంట్‌ను సమకూర్చాలని సూచించారు. బాధితులంతా త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు.

### హిందీ జాతీయ భాష కాదన్న మాజీ క్రికెటర్ అశ్విన్..
# మద్దతు పలికిన అన్నామలై



**న్యూఢిల్లీ–నవభూమి:** హిందీ జాతీయ భాష కాదని టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. హిందీ భాషపై అశ్విన్ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. అశ్విన్ తీరుపై మండిపడుతూ కొందరు నెటిజన్లు కామెంట్లు చేస్తుండగా.. మరికొందరు మద్దతు పలుకుతున్నారు. తాజాగా ఈ వ్యవహారంపై స్పందించిన తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై.. అశ్విన్‌కు మద్దతుగా మాట్లాడటం తీవ్ర చర్చకు దారి తీస్తోంది.
తమిళనాడులో మరోసారి హిందీ, తమిళ్ వివాదం నెలకొంది. ఓ కార్యక్రమంలో పాల్గొన్న భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ హిందీ, ఇంగ్లీష్, తమిళ్ భాషల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా హిందీ జాతీయ భాష కాదని.. కేవలం అధికారిక భాష మాత్రమేనని వెల్లడించారు. దీంతో ఆ వీడియో క్లిప్ కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేపింది. హిందీ భాషపై అశ్విన్ చేసిన వ్యాఖ్యలు సరికావని చాలా మంది నెటిజన్లు మండిపడుతున్నారు. అదే సమయంలో మరికొందరు మాత్రం అశ్విన్‌ను సపోర్ట్ చేస్తూ కామెంట్లు చేస్తున్నారు. దీంతో ఈ వివాదం తీవ్ర దుమారానికి కారణం అయింది. హిందీ భాషపై అశ్విన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించాలని మీడియా అడిగిన ప్రశ్నకు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై కీలక వ్యాఖ్యలు చేశారు. హిందీ జాతీయ భాష కాదంటూ మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నట్లు తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై పేర్కొనడం ఇప్పుడు మరింత చర్చకు దారి తీస్తోంది. మధురైలో అన్నామలై మీడియాతో మాట్లాడుతుండగా.. అశ్విన్ వ్యాఖ్యలపై స్పందించాలని మీడియా ప్రతినిధులు కోరారు. ఈ నేపథ్యంలోనే హిందీ భాష వ్యవహారంపై స్పందించిన అన్నామలై.. చెప్పాల్సిన విషయాన్నే అశ్విన్ చెప్పాడని.. హిందీ జాతీయ భాష కాదని పేర్కొన్నారు. హిందీ అనేది కేవలం లింక్ లాంగ్వేజ్ మాత్రమేనని.. సౌలభ్యం కోసమే భాష ఉందని ఆయన స్పష్టం చేశారు. అశ్విన్ ఏం చెప్పాడో.. తాను కూడా అదే చెబుతున్నట్లు అన్నామలై వెల్లడించారు.
%ద్ గాదీూఱూఱూరాచీూ=జుణ ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్.. ఇటీవల చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజ్ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించారు. అక్కడ ఉన్న విద్యార్థుల్లో ఎవరెవరికి ఇంగ్లీష్, తమిళ్, హిందీ భాషలు ఎంతమందికి అర్థం అవుతున్నాయని అడిగారు. అందులో చాలా మంది తమిళ్ అని చెప్పగా.. మరికొందరు ఇంగ్లీష్ అని చెప్పారు. చాలా తక్కువ మంది మాత్రమే హిందీ అని సమాధానం ఇచ్చారు. దీంతో మీకో విషయం చెప్పాలని పేర్కొన్న అశ్విన్.. హిందీ అధికారిక భాష మాత్రమేనని.. జాతీయ భాష కాదని తెలిపారు.

## బైక్‌పై యువ జంట రొమాన్స్..




**న్యూఢిల్లీ–నవభూమి:** గత కొన్నిరోజులుగా యువత రెచ్చిపోతున్నారు. పబ్లిక్‌గానే హద్దులుమీరి ప్రవర్తిస్తున్నారు. చుట్టూ ఎవరున్నారనేది కూడా చూడకుండా.. అదేదో ఫ్యాషన్ అన్నట్లు పబ్లిక్‌గానే రొమాన్స్ చేస్తూ వార్తల్లోకెక్కుతున్నారు. ఇటీవలే కాలంలో ఇలాంటి ఘటనలు అనేకం వెలుగుచూశాయి. తాజాగా ఉత్తర్‌ప్రదేశ్‌లోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది.కాన్పూర్ లో ఓ జంట బైక్‌పై రొమాన్స్ చేస్తూ కెమెరా కంటికి చిక్కింది. యువతి బైక్ ముందు భాగంలో ఉన్న పెట్రోల్ ట్యాంక్‌పై కూర్చోగా.. యువకుడు బైక్ నడుపుతూ కనిపించాడు. ఆ సమయంలో ఇద్దరూ మితిమీరిన రొమాన్స్ చేస్తూ కెమెరాకు చిక్కారు. ఆవాస్ వికాస్ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ ఘటనపై కాన్పూర్ పోలీసులు స్పందించారు. వీడియో ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రూ.9కే ఫుల్ మీల్స్.. భోజనంలో
## అన్నం, కూర, పప్పు, రొట్టెలు, స్వీట్.. ఎక్కడో తెలుసా?



**న్యూఢిల్లీ–నవభూమి:** సాధారణంగా ఫుల్ మీల్స్ అంటే కనీసం రూ.100 ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం కేవలం రూ.9కే అందిస్తున్నారు. పైగా పంచభక్ష్య పరమాన్నాలతో అతి తక్కువ ధరే భోజనం పెడుతున్నారు. అన్నం, పప్పు, కూర, రొట్టెలు, స్వీట్, సలాడ్ వంటి రకరకాల ఐటెమ్స్‌తో నోరూరించేలా ఉండగా.. వాటన్నింటినీ కలిపి 9 రూపాయలకే అందిస్తుండటం ఇప్పుడు తీవ్ర ఆసక్తికరంగా మారింది. ఇంతకీ ఈ రూ.9 ఫుల్ మీల్స్ ఎక్కడ. ఎవరు పెడుతున్నారు. ఎందుకు అంత తక్కువకు ఇస్తున్నారో ఈ స్టోరీలో తెలుసుకుందాం. మరో రెండు రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లో మహా కుంభమేళ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలోనే దాదాపు 40 కోట్ల మంది భక్తులు వచ్చే ఈ మహా కుంభ మేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. ఇక మహా కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం ప్రతీ సౌకర్యాన్ని కల్పించేందుకు ఉత్తర్‌ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌తోపాటు కేంద్ర ప్రభుత్వం అనేక ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలోనే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్.. శుక్రవారం "మా కి రసోయి" అనే కమ్యూనిటీ కిచెన్‌ను ప్రారంభించారు. వారణాసిలోని రాణి నెహ్రూ హాస్పిటల్‌లో నంది సేవా సంస్థాన్ నిర్వహిస్తున్న ఈ "మా కి రసోయి" కిచెన్‌లో కేవలం రూ.9 కే ఫుల్ మీల్స్ అందిస్తున్నారు. మహా కుంభమేళాకు వచ్చే పేద భక్తుల కోసం ఈ "మా కి రసోయి" కిచెన్ ఏర్పాటు చేసినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది.ఇక మహా కుంభమేళా ఏర్పాట్లను యూపీ సీఎం ఆదిత్యనాథ్ పరిశీలిస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో రెండో రోజు పర్యటించిన ఆయన స్థానిక ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన "మా కి రసోయి" కిచెన్‌ని ప్రారంభించి.. అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తన చేతుల మీదుగా కొంతమందికి భోజనాన్ని సీఎం యోగి అందించారు. యూపీలోని పేదలు, ఆర్థికంగా బలహీన వర్గాలను ఆదుకోవడానికి నంది సేవా సంస్థాన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేవలం రూ.9 కే ఫుల్ మీల్స్ అందించడం గొప్ప విషయమని తెలిపారు.
అయితే రూ.9కే ఫుల్ మీల్స్ ఇస్తున్నారు కదా అని అందులో ఎలాంటి లోటు చేయడం లేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ మా కి రసోయిలో పప్పు, 4 రొట్టెలు, కూర, అన్నం, సలాడ్‌తో పాటు ఒక స్వీట్ కూడా ఉంటుందని యూపీ ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. మా కి రసోయి ప్రారంభించిన తర్వాత మంత్రి నందగోపాల్‌తో కలిసి సీఎం యోగి ఆదిత్యనాథ్ అందులోని వంటగదిని పరిశీలించారు.
అక్కడ ఆహార నాణ్యత, శుభ్రత ప్రమాణాలు, ఇతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ కమ్యూనిటీ కిచెన్ ద్వారా కేవలం మహా కుంభమేళాకు వచ్చే భక్తులకు మాత్రమే కాకుండా.. ఎస్ఆర్ఎన్ ఆస్పత్రికి వచ్చే రోగులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి నందగోపాల్ చెప్పారు. మా కి రసోయిని పూర్తిగా ఏసీతో, అత్యాధునిక రెస్టారెంట్‌లాగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. 2 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ మా కి రసోయి కిచెన్‌లో ఒకేసారి 150 మంది కూర్చొని భోజనం చేసే వీలు ఉందని పేర్కొన్నారు.

## అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించిన కేంద్ర మంత్రి అథవాలే పార్టీ



**న్యూఢిల్లీ–నవభూమి:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రి రాందాస్ అథవాలేకు చెందిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించింది. ఢిల్లీలోని వివిధ నియోజకవర్గాల నుంచి ఆ పార్టీ తరఫున బరిలో దిగనున్న మొత్తం 15 మంది అభ్యర్థుల జాబితాను ఆర్పీఐ విడుదల చేసింది. న్యూఢిల్లీ నుంచి శుభి సక్సేనా, పాలం నుంచి వీరేందర్ తివారీ, మాలవీయనగర్ నుంచి రాంనరేష్ నిషాద్ బరిలో దిగబోతున్నారు.కాగా ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది. మొత్తం 70 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల కోసం ఈ నెల 10న నోటిఫికేషన్ కూడా విడుదలైంది. ప్రస్తుతం నామినేషన్‌ల దాఖలు కొనసాగుతోంది. ఈ నెల 17 వరకు నామినేషన్‌లు వేసేందుకు అవకాశం ఉంది. ఈ నెల 18న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహిస్తారు. నామినేషన్‌ల ఉపసంహరణకు ఈ నెల 20 వరకు గడువు ఉంది.ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఢిల్లీలో ఈసారి అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్‌ల నడుమ త్రిముఖ పోరు నెలకొంది. జాతీయంగా ప్రతిపక్ష ఇండియా కూటమిలో మిత్రపక్షాలుగా ఉన్న ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా తలపడబోతున్నాయి. గత రెండు ఎన్నికల్లోనూ ఇక్కడ త్రిముఖపోరే జరిగింది. కానీ కాంగ్రెస్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది.ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకుగాను కాంగ్రెస్ పార్టీ ఒక్కటంటే ఒక్క సీటును కూడా గెలువలేకపోయింది. 2015లో ఆప్ 67 స్థానాల్లో, బీజేపీ 3 స్థానాల్లో విజయం సాధించగా కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదు. 2020లోనూ ఆప్ 62 స్థానాల్లో బీజేపీ 8 స్థానాల్లో గెలిచాయి. కాంగ్రెస్ పార్టీ మళ్లీ సున్నా స్థానాలకే పరిమితమైంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
హైదరాబాద్
4
ఆదివారం
12 ౹ జనవరి ౹ 2025



## భర్త ఆత్మహత్య.. ఇది తెలిసి మరో ప్రాంతంలో భార్య సూసైడ్



**లక్నో-నవభూమి:** భార్యతో గొడవ వల్ల భర్త ఇంటి నుంచి వెళ్లిపోయాడు. వేరే ప్రాంతంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలిసి భార్య కూడా సూసైడ్ చేసుకున్నది. ఈ నేపథ్యంలో ఏడాదిన్నర కూతురు అనాథ అయ్యింది. రెండు ప్రాంతాలకు చెందిన పోలీసులు ఈ దంపతుల బలవంతపు మరణంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. 32 ఏళ్ల ప్రతాప్ చౌహాన్, 28 ఏళ్ల శివాని భార్యాభర్తలు. ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో నివసిస్తున్నారు. వీరిద్దరూ తరచుగా గొడవపడుతున్నారు.

కాగా, జనవరి 10న ప్రతాప్, శివాని మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో ప్రతాప్ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఒకచోట నుంచి భార్యకు ఫోన్ చేశాడు. ఇకపై ఎప్పటికీ తనను ఆమె చూడలేదని చెప్పాడు. అక్కడి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మరోవైపు బంధువైన మహిళ ఇది గమనించి శివానికి ఫోన్ చేసి చెప్పింది. దీంతో ఆమె కూడా ఇంటి నుంచి వెళ్లిపోయింది. 8 కిలోమీటర్ల దూరంలోని ఢిల్లీ శివారు ప్రాంతంలో విద్యుత్ స్తంభానికి ఉరి వేసుకుని సూసైడ్ చేసుకున్నది. ఈ నేపథ్యంలో ఏడాదిన్నర వయస్సున్న వారి కుమార్తె అనాథ అయ్యింది. భార్యాభర్తలు వేర్వేరు చోట్ల ఆత్మహత్యకు పాల్పడటంపై ఘజియాబాద్, ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## హాలికుల ఆవేదన

'అన్నీ వేచి ఉండగలుగుతాయి, వ్యవసాయం మాత్రం కాదు'- దశాబ్దాల క్రితం నెహ్రూ గుర్తించిన ఈ సత్యం ఇప్పుడు మరింత ప్రాసంగికతను సంతరించుకున్నది. ఆహార భద్రత, ఉపాధి కల్పన ఆవశ్యకతలను దృష్టిలో ఉంచుకుంటే మన వ్యవసాయ రంగానికి, రైతులకు సహాయ సహకారాలను సమృద్ధిగా ఎందుకు అందించాలో స్పష్టమవుతుంది.

2023%-%24లో ప్రపంచ వ్యాప్తంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి 2,875 మిలియన్ టన్నులు కాగా వినియోగం 2,843 మిలియన్ టన్నులుగా ఉన్నదని ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ నివేదిక పేర్కొంది. భావి అవసరాలకు నిల్వ చేసుకోగల ఆహార ధాన్యాలు స్వల్పాతి స్వల్ప పరిమాణంలో మాత్రమే ఉన్నాయి. అదే సంవత్సరంలో మన దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 338.29 మిలియన్ టన్నులు. దేశ ప్రజల ఆహార అవసరాలను ఇవి సమృద్ధిగా తీర్చగలుగుతాయా? ఉపాధికల్పన విషయం చూస్తే దేశ శ్రామిక శ్రేణుల్లో అత్యధికులు వ్యవసాయ రంగంలోనే ఉన్నారు. అయితే వారికి నాణ్యమైన ఉపాధి, భద్రమైన ఆదాయం ఏ మాత్రం సమకూరడం లేదు. అదే సమయంలో మరే రంగం కూడా ఈ భారీ శ్రామిక శక్తి వినియోగించుకోలేదు. ఈ వాస్తవాల దృష్ట్యా ఆహార సమృద్ధికి, ఉపాధి భద్రతకు వ్యవసాయ రంగం, రైతులకు తోడ్పడేందుకు ప్రభుత్వాలు ప్రథమ ప్రాధాన్యమివ్వాలి.

విస్మరించకూడని మరొక వాస్తవమేమిటంటే స్వాతంత్ర్యానంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల స్థితిగతుల మెరుగుదలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చాయి. అనేకానేక అధ్యయనాలు నిర్వహించాయి. రైతుల సహాయార్థం వివిధ సంస్థల నేర్పాటు చేశాయి. రైతుల ఆదాయాలను పెంపొందించేందుకై నిపుణుల సిఫారసుల కోసం వివిధ కమిషన్‌లను నియమించాయి. అయితే ఆ అధ్యయనాల, కమిషన్ల నివేదికలలోని సూచనలు, సిఫారసుల అమలుకు ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతున్నాయా? చూపడం లేదన్నది నిష్ఠుర సత్యం. ఎమ్ఎస్ స్వామినాథన్ జాతీయ కమిషన్ సూచనలను కేంద్రం అమలుపరచకపోవడమే అందుకొక తిరుగులేని నిదర్శనం. 2020లో కేంద్ర ప్రభుత్వం ఆ సిఫారసులను ఉపేక్షిస్తూ మూడు కొత్త సాగు చట్టాలను తీసుకురావడంతో ఉత్తరాది రైతాంగం భగ్గుమన్నది. దేశ రాజధానిని ముట్టడించి నెలల తరబడి ఆందోళన చేసింది. రైతుల పోరాట సంకల్పాన్ని గ్రహించిన కేంద్ర ప్రభుత్వం ఆ కొత్త సాగు బిల్లులను ఉపసంహరించుకున్నది. ఆ సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చలేదు. దీంతో ఉత్తరాది, ముఖ్యంగా పంజాబ్, హరియాణా రైతులు మళ్ళీ ఆందోళనకు దిగారు. గత నవంబర్ 26 నుంచి జగ్జీత్ సింగ్ డల్లేవాల్ అనే రైతునాయకుడు పంజాబ్-హరియాణా సరిహద్దుల్లో ఖనౌరీ వద్ద చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షతో 2020లో వలే ఉత్తరాది రైతుల పోరాటం ఆసేతు హిమాచలం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

స్వామినాథన్ కమిషన్ సిఫారసులను పూర్తిగా అమలుపరచాలని ముఖ్యంగా కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, పంట రుణాలను పూర్తిగా రద్దు చేయాలని, సన్నకారు చిన్నకారు రైతులకు నష్టదాయకంగా పరిణమించిన కార్పొరేట్ వ్యవసాయ సానుకూల విధానాలను మార్చాలనేవి ఆందోళన చేస్తున్న రైతుల డిమాండ్లుగా ఉన్నాయి. ఈ డిమాండ్లను నెరవేర్చేంతవరకు తమ ఆందోళనను విరమించేది లేదని రైతులు స్పష్టం చేస్తున్నారు. కేన్సర్ వ్యాధిగ్రస్తుడైన డల్లేవాల్ ఆరోగ్య పరిస్థితి విషమించినా వెనకడుగువేయబోమని స్పష్టంచేస్తున్నారు. రైతుల ఉద్యమాన్ని సమాజంలోని అన్ని వర్గాల వారూ సమర్థిస్తున్నప్పటికీ వారి ఆందోళన పౌర జీవనానికి తీవ్ర అంతరాయం కలిగించడాన్ని ఎవరూ హర్షించలేకపోతున్నారు. పాలనలో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పాలకులను రైతుల ఆగ్రహావేశాలు సంయమనపరుస్తాయనే సత్యాన్ని విశాల సమాజం గుర్తించాలి. ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న అరాచక చర్యలు, పార్లమెంటులో బాధ్యతగల ప్రజాప్రతినిధుల వివేచనారహిత, అసంబద్ధ ప్రవర్తనల కంటే మన ప్రజాస్వామ్యానికి ఎక్కువ హాని చేస్తాయా? ఇది డల్లేవాల్, ఆయన మద్దతుదారుల తీరుతెన్నులను సమర్థించడం ఎంత మాత్రం కాదు. ప్రభుత్వంతో అర్థవంతమైన చర్చలకు వారు సంసిద్ధమవ్వాలన్నదే అందరి కోరిక.

కొత్త సంవత్సరం మొదటి రోజున పంట బీమా పథకాల పొడిగింపు, ఎరువులపై రాయితీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రైతుల హర్షామోదాలు పొందుతాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ '2025 సంవత్సరంలో ప్రభుత్వ మొదటి నిర్ణయాన్ని కోట్లాది రైతు జనుల శ్రేయస్సుకు అంకితం చేశామని' పేర్కొన్నారు. ఈ శ్రేయో వైఖరి ప్రతీకాత్మకంగా పరిమితమవకుండా సదా వాస్తవంగా రూపుదాల్చాలన్నదే అందరి ఆకాంక్ష.

# యువతా మేలుకో ! భవిత నీదే !



సామాజికసేవ చేయడంలోను, దేశ ఆర్థిక అభివృద్ధికి కారణమయ్యే ఉమ్మడి భాగస్వామ్య కార్యక్రమాలలో పాల్గొవడంలో ఎందుకోగాని ప్రస్తుత యువత అంత శ్రద్ధ చూపించడం లేదు. కొంత మంది సినిమాలు, పోర్న్ సైట్లు ప్రభావంతో పక్కతోవ పడుతున్నారు. వ్యసనాలకు బానిసలవుతున్నారు. సమాజంపై విమర్శలు చేస్తారు గాని, ఆ సమాజాన్ని మార్చవలసిన బాధ్యత తమపై ఉందని మర్చిపోతున్నారు. ఈ మాటలు కొంచెం నిష్టూరంగా అనిపించిన ఇవి వాస్తవాలు. దేశానికి స్వాతంత్ర్యం పొందడానికి ఎంతో మంది యువత పాటుపడ్డారు. చాలా మంది బలి దానమే ఇప్పుడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛకు కారణం. ఇటువంటి పరిస్థితుల్లో నిర్వీర్యం ఐన యువతను మేల్కొలపడానికి మరో నరేంద్రుడు పుట్టాలేమో ?

నరేంద్రుడు అంటే ఇప్పటి వారికి తెలియక పోవచ్చు. ఆయనే వివేకానందుడు. ఈ రోజు ఆయన జన్మదినం. 1863 జనవరి 12న జన్మించిన జాతీయ యూత్ ఐకాన్ స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకుని జాతి యావత్తూ ఈ రోజున యువజన దినోత్సవం జరుపుకుంటారు. ఆయన అన్న "ఎవరి కోసమో, దేనికోసమో ఎదురుచూడకండి. మీరు చేయగలిగింది చేయండి. ఎవరి మీద ఆశ పెట్టుకోకండి." అన్న ఆయన మాటలు ప్రస్తుత యువతకు సరిగ్గా సరిపోతుంది. 'అద్భుతమైన గతానికి, గొప్పదైన భవిష్యత్తుకి అనుసంధానకర్తలు ' యువతే అని భావించారు. శక్తి అంతా మనలోనే ఉందని ఆ శక్తిని మనమే బయటకు లాగాలని చెప్పారు.

**యువత బలీయమైన శక్తి**

యువత సమాజంలో అత్యంత శక్తివంతమైన ఉత్పాదక వనరు. ఒక దేశ అభివృద్ధి సామర్థ్యం ఆ దేశంలో యువ జనాభా పరిమాణం, బలాలే నిర్ణయిస్తాయి. యువత విద్య, ఆరోగ్యం, వారి హక్కులను పరిరక్షించడం, హామీ ఇవ్వడం వంటి వాటిపై దృష్టి పెడితే అధిక యువ జనాభా కలిగిన మనదేశం విపరీతమైన వృద్ధిని సాధించవచ్చు. నేటి యువతే రేపటి ఆవిష్కర్తలు, సృష్టికర్తలు, జాతి నిర్మాతలు, కాబోయే నాయకులు.' బలమైన అభిరుచి, ప్రేరణ, సంకల్పశక్తి, ఉల్లాసం, ఉత్సాహంతో, వినూత్నమైన ఆలోచనలతో నిత్య చైతన్యవంతం కేవలం యువతకి మాత్రమే స్వంతం. వీరు దేశ నైతిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ అభివృద్ధికి అత్యంత విలువైన మానవ వనరు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర యువతదే.

**యువత అంటే ఎవరు ?**

భారత ప్రభుత్వ నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన యూత్ ఇన్ ఇండియా 2022 నివేదిక 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల పౌరులందరినీ యువతగా భావించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నివేదిక 2021లో దేశ జనాభాలో యువత 27.2 శాతంగా ఉన్నారని, ఈ వాటా 2036 నాటికి 22.7 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. నివేదిక ఇచ్చేనాటికి సుమారు 34.5 కోట్లు యువత దేశంలో ఉన్నారని తెలిపింది. 2021-2036లో యువ జనాభా వాటా తగ్గి వృద్ధుల జనాభా క్రమంగా పెరుగుతుందని నివేదిక పేర్కొంది. 2021 వరకు మొత్తం జనాభాలో యువ జనాభాలో పెరుగుదలను నమోదు చేసిన



బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు తరువాత కాలంలో క్షీణతను చూస్తాయి. కేరళ, తమిళనాడు, హిమాచలప్రదేశ్ 2036 నాటికి యువత కంటే వృద్ధుల జనాభా ఎక్కువగా ఉంటుందని తెలిపింది. యువత నిరుద్యోగం చూస్తే 15-29 ఏళ్ల మధ్య ఉన్నవారిలో నిరుద్యోగిత రేటు 2017%-%18లో 17.8 శాతం నుంచి 2020%-%21లో 12.9 శాతానికి తగ్గింది. ఇండియా స్కిల్ 2023 ప్రకారం విద్యార్థుల మొత్తం ఉపాధి సామర్థ్యం 2017 లో 40.4 శాతం నుండి 2023 నాటికి 50.3 శాతానికి మెరుగు పడింది. లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ జనాభాలో శ్రామిక శక్తి వాటాను కొలుస్తుంది. దీని ప్రకారం 2017%-%18లో కార్మిక శక్తిలో యువత భాగస్వామ్యం 38.2 శాతంగా ఉంది. 2020%-%21లో ఇది 41.4 శాతానికి స్వల్పంగా పెరిగింది. శ్రామిక శక్తిలో యువతుల భాగస్వామ్యం యువకుల కంటే చాలా తక్కువ.

**2024 ఆర్థిక సర్వే:**

దేశ ఆర్థిక సర్వే 2024 నివేదిక ప్రకారం స్కిల్ గ్యాప్ అనేది మరొక సవాలుగా ఉంది. జనాభాలో 65% మంది 35 ఏళ్లలోపు ఉన్నారు. అయినప్పటికీ చాలా మందికి ఆధునిక ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నైపుణ్యాలను కలిగి లేరు. కేవలం 51.25% మంది యువత మాత్రమే ఉపాధి పొందగలుగుతున్నారు. ఇంకా పని - వయస్సు జనాభా 2044 వరకు విస్తరిస్తూనే ఉంటుందని డిమాండ్‌ను తీర్చడానికి ఏటా దాదాపు 78.5 కోట్ల వ్యవసాయేతర ఉద్యోగాలను సృష్టించడం అవసరమని,
వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడంతోపాటు వ్యవస్థీకృత తయారీ, సేవలలో ఉద్యోగ కల్పనను వేగవంతం చేయడం అవసరమని తెలిపింది.

**ఇవే యువత ప్రత్యేకత:**

యువతకు ఆరోగ్య సమస్యలు కుటుంబ బాధ్యతలు తక్కువ. ఏ విషయాన్నైనా వేగంగా నేర్చుకోగలరు. దేశ సామాజిక ఐక్యత, ఆర్థిక శ్రేయస్సు, ప్రజాస్వామ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. మెరుగైన యువత ఇప్పటి తరానికే కాకుండా రాబోయే తరానికి కూడా విజయాన్ని అందివ్వగలదు. కనుకనే వీరు దేశానికి విలువైన మానవ వనరులు.

**బాధ్యతలు:**

యువత దేశ భవిష్యత్తు అని చెప్పడంతోనే సరిపోదు. తాము అన్నీ చేయగలమని యువత నమ్మాలి. వీరు దేశ సమగ్రాభివృద్ధికి పాటు పడినప్పుడే ఆశించిన ఫలితాలు, అనుకున్న లక్ష్యాలను చేరగలం. ప్రస్తుత ఈ స్పీడ్ యుగంలో యువత అంతే వేగంగా విజయ తీరాలు చేరాలంటే వినూత్న ఆవిష్కరణలు, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచనలు, జట్టు పని, సమస్య పరిష్కారంతో కూడిన సామర్థ్యాలు అవసరం. సాంకేతికత, డేటా విశ్లేషణ, ఆటోమేషన్లలో ఉపాధి రంగాలను వారి కెరీర్‌లగా ఆవిష్కరించుకోవడానికి, ముందుకు సాగడానికి
యువత కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలి. విజయం సాధించాలంటే స్కిల్, అప్-స్కిల్ అండ్ రీ-స్కిల్ అనే సూత్రాన్ని పాటించాలి. ఆప్ స్కిల్ అంటే ఇప్పటికే చేస్తున్న పనిని మెరుగుపరచుకోవడం. రీ-స్కిల్లింగ్ అనేది విభిన్నత కోసం పూర్తిగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం. సమయ ప్రాముఖ్యతను గుర్తెరిగి క్రమశిక్షణతో సమయపాలన పాటించాలి. ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం చాలా ముఖ్యం. నైతికంగా దృఢంగా ఉండి దేశం కోసం అంకితభావంతో అన్యాయంపై పోరాడి ప్రశ్నించే ధైర్యం, దమ్ము ఉండాలి. తాను సాధించాలనుకుంటున్న లక్ష్యాలపై దృష్టి పెట్టి వాటి కోసం కష్టబడాలి. జాతీయ భద్రత, దేశ ప్రయోజనాలను రక్షించడంలో కీలకపాత్ర పోషించాలి. సమాజంలో జరిగే తప్పులను తిప్పికొట్టే స్ఫూర్తిని పెంపొందించుకోవాలి. ఏ రంగంలోనైనా కష్టపడి పనిచేసే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలి. వారు కోరుకున్నది సాధించే వరకు అందుబాటులో ఉన్న అవకాశాలను అంది పుచ్చుకోవాలి. సమాజాన్ని పట్టి పీడిస్తున్న వివిధ సమస్యలను పరిష్కరించి గొప్ప సవాళ్లను స్వీకరించే ధైర్యం ఉండాలి. తద్వారా ఆలోచనాత్మకమైన సమాజాన్ని సృష్టించగలుగుతారు.

సవాళ్లు - పరిష్కారాలు:

యువత సమాజంలో న్యాయమైన, సమానమైన ప్రగతిశీల అవకాశాల పరిష్కారాలను ఎక్కువగా డిమాండ్ చేస్తున్నందున వారు ఎదుర్కొంటున్న మంచి విద్య, ఆరోగ్యం, మెరుగైన ఉపాధి, లింగ సమానత్వం లాంటి బహుముఖ సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. మన దేశంలో యువతను రెండు సమూహాలుగా వర్గీకరించవచ్చు. అవి ఒకటి విద్యావంతులై అభివృద్ధి చెందిన వారు, రెండు నిరక్షరాస్యులై అభివృద్ధి చెందని సమూహం.

మొదటి వర్గం వారు నిరుద్యోగం, విద్యా సమస్యలు, పెరుగుతున్న పోటీ, అవకాశాల కొరత, మానసిక ఒత్తిడి మొదలైన సమస్యలను ఎదుర్కొంటున్నారు.

రెండవ వర్గంలో కొంత మంది చట్టంతో సరైన అవగాహన లేక నేరాలు చేయడం, మాదక ద్రవ్యాల వ్యసనం, బిక్షమెత్తుకోవడం, పేదరికం, అణగారిన జీవితాలు వంటి సమస్యలను ఎదుర్కుంటున్నారు.

రెండవ సమోహంపై అధిక దృష్టి పెట్టాలి. చాలా మంది యువత విద్య, ఆర్థిక సహాయం, వ్యవస్థాపక అవకాశాలను పొందలేకపోతున్నారు. నేటి ప్రపంచంలో విజయానికి విద్య కీలకం. యువత తమకు సాధ్యమైనంత ఉత్తమమైన విద్యను పొందాలి, తద్వారా వారు ఉద్యోగ మార్కెట్‌లో పోటీతత్వాన్ని కలిగి ఉంటారు. విద్యతో పాటు యువత డిమాండ్ ఉన్న నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలి. ఇందులో కోడింగ్, ఇంజనీరింగ్ వంటి సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్, టీమ్‌వర్క్ వంటి సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలి. సమస్యల పరిష్కారానికి, కొత్త ఆలోచనలతో ముందుకు రావడానికి తమ సృజనాత్మకతను ఉపయోగించాలి. యువత రిస్క్ తీసుకోవడానికి, వారి స్వంత వ్యాపారాలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలి. ఉద్యోగాలు సృష్టించడానికి, ఆర్థిక వ్యవస్థకు దోహదం చేయడానికి ఇది గొప్ప మార్గం. యువకులు రాజకీయ ప్రక్రియలో భాగస్వాములు కావాలి. నాయకత్వ లోపం ఎక్కువగా ఉంది. వీటన్నిటినీ అధిగమించాలి.

**యువతకు బాసటగా నిలవాలి:**

యువతలో చదువుతున్న విద్యార్థులు, నిరుద్యోగులు, కూలీలు ఎక్కువ శాతంలో ఉంటారు. ఉద్యోగులు, రైతులు తక్కువ శాతంలో ఉంటారు. యువతలోని ఈ రెండు వర్గాల పైనా దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతయినా ఉంది. జాతీయ యువజన విధానం (ఎన్వైపీ 2024 కోసం ముసాయిదాను విడుదల చేసింది. నేషనల్ యూత్ పాలసీ ఐదు ప్రాధాన్యత రంగాలైన విద్య, ఉపాధి, యువ నాయకత్వం, ఆరోగ్యం, సామాజిక న్యాయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. యువత అభివృద్ధి చెందడానికి అవసరమైన జ్ఞానం, అవకాశాలను అందించినప్పుడు అభివృద్ధికి సానుకూల శక్తిగా ఉంటుంది. ముఖ్యంగా, యువకులు ఉత్పాదక ఆర్థిక వ్యవస్థలో సహకరించడానికి అవసరమైన విద్య, నైపుణ్యాలను అందించాలి. వారికి మంచి ఆరోగ్యం, విద్య, శిక్షణ, భవిష్యత్తును మార్చే అవకాశాల పరంగా అవసరమైన మద్దతు అవసరం. యువత చాలా రకాల సవాళ్లను ఎదుర్కొని ముందుకు పోవాలి. వీటిలో ముఖ్యమైనవి నిరుద్యోగం, పేదరికం, అసమానత, ధరల పెరుగుదల, మానసిక ఒత్తిడి, లింగ వివక్ష, వాతావరణ మార్పులు వంటివాటిని ఎదుర్కోవాలి. రెండు తరాల ఆలోచనల మధ్య ఎప్పుడూ చాలా తేడా ఉంటుంది. రెండు తరాల ప్రజల అభిప్రాయాలు ఒకరినొకరు తిప్పికొట్టే స్థాయికి జనరేషన్ గ్యాప్ పెరిగింది. వారి జనరేషన్ గ్యాప్ కారణంగా తల్లిదండ్రుల పిల్లల సంబంధం తరచుగా ప్రభావితమవుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలపై తమ విలువలు భావజాలాలను రుద్దడానికి ప్రయత్నిస్తారు. యువత వారు తమంతట తాముగా ప్రపంచాన్ని అన్వేషించాలని కోరుకుంటారు. జనరేషన్ గ్యాప్ కారణంగా యువకులు నిరాశకు గురవుతారు. ఈ సమయంలో వారికి వారికి సరైన వనరులు, మార్గదర్శకత్వం మంచి వాతావరణాన్ని అందించడం పాత తరం యొక్క బాధ్యత. యుకె, జర్మనీ, యుఎస్ఎ, జపాన్, దక్షిణ కొరియా దేశాలతో పోలిస్తే మన దేశ యువత శ్రామిక శక్తిలో చాలా తక్కువ శాతం అధికారిక నైపుణ్య శిక్షణ పొందింది. శిక్షణ లేకపోవడం వల్ల, దేశంలోని చాలా యజమానులు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థులను కనుగొనడంలో ఇబ్బంది పడుతున్నారు. దాదాపు సగం మంది భారతీయ యజమానులు నైపుణ్యం కలిగిన కార్మికులను కనుగొనడానికి కష్టపడుతున్నారని ఇటీవలి సర్వేలో తేలింది.

విద్యావంతులైన భారతీయుల్లో కూడా నిరుద్యోగం సమస్యగానే ఉండటం గమనార్హం. 2018 లో ఒక సర్వే ప్రకారం అధికారిక శిక్షణ పొందిన 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువతలో మూడింట ఒక వంతు మంది ఇప్పటికీ ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. భారత్ లో నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తికి డిమాండ్ పెరుగుతోంది. 2023 నాటికి దేశంలో వివిధ రంగాల, ముఖ్యంగా తయారీ రంగాల డిమాండ్లను తీర్చడానికి సుమారు 300 మిలియన్ల నైపుణ్యం కలిగిన కార్మికులు అవసరమని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) అంచనా వేసింది. సరఫరా, డిమాండ్ అసమతుల్యత: జాబ్ మార్కెట్లోకి ప్రవేశించే నిపుణులకు అవసరమైన నైపుణ్యాలు లేనప్పుడు తగినంత ఉద్యోగావకాశాలు సృష్టించబడని సమస్యను భారతదేశం ఎదుర్కొంటోంది. ఇది నిరుద్యోగ రేటు పెరగడానికి మరియు తక్కువ ఉపాధికి దారితీసింది.

**జనక మోహన రావు దుంగ**
**ఫోన్ : 8247045230**

# అణగారిన బహుజన సమాజానికి అక్షరాలు నేర్పిన తొలి ఉపాధ్యాయురాలు



అణగారిన బహుజన సమాజానికి అక్షరాలు నేర్పిన తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. మహాత్మ జ్యోతిరావు పూలే సహచరిగా ఆమె కృషిని కుదించడం క్షమించరాని నేరం. ఆమె భారతదేశపు చదువుల తల్లి. బ్రిటీష్ పాలిత భారతంలో సావిత్రి బాయి జీవితం, ఆమె చేసిన సేవ ఒక సువర్ణ అధ్యాయం. "విద్య లేక వివేకం లేదు. వివేకం లేక నీతి లేదు. నీతి లేక పురోగతి లేదు. పురోగతి లేక విత్తము లేదు. విత్తము లేకనే శూద్రులు అధోగతి పాలయ్యారు" అన్న మహాత్మా జ్యోతిరావు పూలే మాటలకు ఒక ఆచరణ రూపం వస్తే సావిత్రిబాయిలాగే ఉంటుంది. భారతదేశ విద్యా వ్యవస్థను ఒక మలుపు తిప్పిన ఈ దంపతుల సేవ, అంకితభావం అజరామరమైంది. తాము పుట్టిన శూద్ర జాతికే కాదు, ఊరవతల ఉండే పంచములకు, వెలివాడలకు సైతం అక్షరాలు అందించాలని పూలే దంపతులు తపించారు.

సావిత్రిబాయి జీవితాన్ని, ఆమె నిర్వహించిన పాత్రను సరిగా సమీక్షిస్తే ఆమె పేరును ఉన్నత శిఖరాల మీద నిలుపవలసి ఉంటుంది. ఒకవైపు కులవ్యవస్థ, మరోవైపు దాని ప్రతిఫలంగా కొనసాగిన పితృస్వామ్య వ్యవస్థ కింది కులాలను, స్త్రీలను కనీసం మనుషులుగా గుర్తించ నిరాకరించాయి. తత్ఫలితంగా చదువు, సంపద వంటి సమస్త హక్కులను వారికి దక్కకుండా చేశాయి. దీనికి తోడు విపరీతమైన అమానవీయ విలువలతో కూడిన మూఢాచారాలు ఆనాటి సమాజాన్ని పట్టి పీడించాయి. ఆ తిరోగమన విలువలపై కొరడా ఝుళిపించింది సావిత్రి బాయి. చదువు ప్రాముఖ్యతను గుర్తించి అక్షరాలను అందించి సమాజాన్ని విముక్తి చేయడం కోసం తన వంతు పాత్రను పోషించింది.

వేదాలు వింటే చెవుల్లో సీసం పోసిన వ్యవస్థ. వేదాలు చదివితే నాలుకలు తెగ్గోసిన చరిత్ర. ఇలాంటి మనువాద సమాజంలో తొమ్మిదేళ్ల సావిత్రిబాయికి, పన్నెండేళ్ళ జ్యోతిరావు పూలేతో వివాహం అయ్యింది. స్త్రీవిద్య ద్వారా తన కుటుంబమే కాదు, ఈ సమాజానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని గ్రహించాడు ఆ మహనీయుడు. అట్లా సావిత్రిబాయిని వివాహ అనంతరం చదివించాడు. చదువు విలువను కనుగొన్న సావిత్రిబాయి దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలిగా ఎదిగింది. బాలికల కోసం తొలి పాఠశాలను 1848లో నెలకొల్పారు. ఫలితంగా పూలే దంపతులను ఈ సమాజం వెలేసింది. అయినా సరే పట్టువిడువకుండా విద్యావ్యాప్తికి కృషి చేసి కేవలం నాలుగేండ్లలోనే ఇరవై పాఠశాలలు నెలకొల్పారు. అట్లా అప్పటి దాకా విద్యకు దూరం చేయబడిన దళితులు, శూద్రులు, మహిళలకు విద్యను నేర్పడంకోసం వారి జీవితకాలంలో 52 పాఠశాలలు నెలకొల్పి సరికొత్త చరిత్రను సృష్టించారు సావిత్రిబాయి.

విద్య ద్వారా అందివచ్చిన చైతన్యంతో సావిత్రిబాయి అప్పటి సమాజంలోని దురాచారాల మీద యుద్ధం ప్రకటించింది. వితంతువులకు శిరోముండనాలు చేయొద్దని పోరాటం చేసింది. అలాగే 1873లో పూలే స్థాపించిన 'సత్య శోధక్ సమాజ్' ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించి సమాజాన్ని ఆలోచింపజేశారు. భర్త చనిపోతే భార్యను సైతం కాష్టంలో వేసి తగలబెట్టిన సమాజంలో, వాటిని అడ్డుకొని వితంతువులకు ఆశ్రయం కల్పించారు సావిత్రిబాయి. మహిళల హక్కుల కోసం 1852లో మహిళా సేవా మండల్‌ను ఏర్పాటు చేశారు. ఈ దురాచారాలకు ఆధారంగా నిలుస్తున్న కుల వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించే ప్రయత్నం చేశారు సావిత్రి. అంతేకాదు సామాజిక సేవ కార్యక్రమాలను అలుపెరుగకుండా కొనసాగించారు. 1870, 1896లలో వరుసగా వచ్చిన దుర్భర కరువు కాలంలో పేదలను ఆదుకునేందుకు సావిత్రిబాయి నడుం కట్టారు. రోజుకు 2 వేల మంది అనాథ పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఇందుకోసం జోలెపట్టి విరాళాలు సేకరించారు. అంతేకాదు ప్రాణాలకు తెగించి 1897లో పూణే పరిసర ప్రాంతాల్లో సంభవించిన ప్లేగు వ్యాధి బాధితులకు సేవలు చేశారు. ఆ ప్లేగు బారినే పడి ప్రాణాలు విడిచారు.

ఇక సామాజిక ఉద్యమకారిణిగా, ఉపాధ్యాయురాలిగా, సంఘసంస్కర్తగానే కాదుబీ కవయిత్రిగా, రచయిత్రిగా సావిత్రిబాయి సంధించిన అక్షర అస్త్రాలు ఎంతో విలువైనవి. హేతుబద్ధతే ప్రామాణికమైన సావిత్రి బాయి కవిత్వం 'కావ్యఫూలే' (1854), 'పావన కాశీ సుభోధ రత్నాకర్' (1891)లతో పాటు 'కర్జ్' వంటి వ్యాసాలు రాశారు. సాంఘిక విప్లవకారిణిగా సావిత్రిబాయి వేసిన ప్రభావం విలువైనది. ఇవాళ లక్షలాదిమంది అమ్మాయిలు చదువు ద్వారా తమ జీవితాలను మార్చుకుంటున్నారంటే అందుకు కారణం సావిత్రిబాయి నాడు ప్రారంభించిన విద్యా ఉద్యమమే. ఇన్ని రకాల పాత్రల్లో ఒదిగిపోయిన ఆ మహాతల్లికి ఈ సమాజం పట్ల ఎనలేని మమకారం ఉంది. తాను ఎదిగి వచ్చిన సమాజానికి తన వంతుగా తిరిగి అందించడం సామాజిక బాధ్యతగా భావించారు. అడుగడుగునా అవాంతరాలను, అడ్డంకులను ఎదుర్కొని సావిత్రిబాయి కొనసాగించిన చారిత్రాత్మకమైన పాత్రను ఇవాళ పాలకులు గుర్తించాలి.

చదువు, సేవ, సాహిత్యమనే మూడు రత్నాలను అధిరోహించిన సాహసి సావిత్రిబాయి. ఆ మహాతల్లిని భారతరత్నతో సత్కరించుకోవాలి. అలాగే తమ జీవితాలను మార్చిన చదువుల తల్లి సావిత్రిబాయి జన్మదినాన్ని బహుజనులు ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలి. ఆమె మార్గంలోనే చదువు, మూఢనమ్మకాల నిర్మూలన, సామాజిక సేవను రోజు వారి జీవితంలో భాగం చేసు కోవాలి. అదే ఆ మహాతల్లికి ఘననివాళి అవుతుంది.

## అందానికి ఆవిరి



అందం కోసం క్రీములను ఆశ్రయిస్తే.. అలర్జీలు దాడిచేస్తాయి. కొన్నిరకాల రసాయనాలు.. చర్మానికి హాని కలిగిస్తాయి. సహజసిద్ధమైన ఉత్పత్తులు ధర ఎక్కువ. ఇంట్లోనే తయారు చేసుకుందామంటే.. శ్రమ ఎక్కువ. ఈ సమస్యలన్నిటికీ 'ఆవిరి' చెక్ పెడుతుందని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. రెండు రోజులకు ఒకసారి ముఖానికి ఆవిరి పట్టిస్తే.. అందం రెట్టింపు అవుతుంది.


ఆవిరి పట్టడం వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకుంటాయి. లోపలి పొరల్లో పేరుకున్న దుమ్ము, ధూళి తొలగిపోతుంది.

మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను తొలగించడంలో ఆవిరి సమర్థంగా పనిచేస్తుంది. బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్‌నూ ఆవిరి నిర్మూలిస్తుంది.రెగ్యులర్‌గా ఆవిరి పడితే.. ముఖంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. చర్మం బిగుతుగా మారడంతోపాటు ముఖం సహజసిద్ధమైన కాంతిని సంతరించుకుంటుంది.

ఆవిరి పట్టడం వల్ల కొలాజెన్, ఎలాస్టిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా, చర్మం మరింత యవ్వనంగా కనిపిస్తుంది.

రకరకాలుగా..రెండు గ్లాసుల నీటిలో కొన్ని గులాబీ రేకులు వేసి మరిగించాలి. ఆ నీటితో ఆవిరి పడితే.. ముఖం మరింత కాంతిమంతంగా కనిపిస్తుంది.రెండు గ్లాసుల నీటిని వేడిచేసి.. అందులో గ్రీన్‌టీ బ్యాగును ఉంచి ఆవిరి పట్టుకోండి. దీంతో ముఖ వర్చస్సు పెరుగుతుంది.నీటిలో రెండుమూడు తులసి ఆకులతోపాటు చిటికెడు పసుపు కలిపి ఆవిరి పడితే.. మొటిమలు తగ్గుముఖం పడుతాయి. చర్మం మెరిసిపోతుంది.

# సహజ సంక్రాంతి



'సం-క్రాంతి' అనే పదంలో 'సం' అంటే 'శుభం' అని, 'క్రాంతి' అంటే 'పరివర్తన' లేదా 'విప్లవం' అని అర్థం. 'సంక్రాంతి' అంటే శుభకరమైన పరివర్తన తెచ్చే రోజు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని 'మకర సంక్రమణం' అంటాం. ఆ రోజు నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. అప్పటివరకూ దక్షిణ దిక్కున ప్రయాణించిన సూర్యుడు తన దిశను మార్చుకొని... ఉత్తర దిక్కులో సంచారం మొదలుపెడతాడు. సూర్యుడి గమనం మారడం వల్ల... వాతావరణంలో మార్పులు వస్తాయి.

సమస్త సృష్టికి ఆధారభూతుడు సూర్య భగవానుడు. ఆయన అనుగ్రహం లేకపోతే మానవాళికి మనుగడ లేదు. తను నిరంతరం మండుతూ సమస్త విశ్వానికి మేలు చేకూరుస్తాడు. ఇతరులకు ఆనందం కలిగిస్తాడు. ఈ గుణాలు మనలో పెంపొందించుకుంటే అహంకారానికి తావుండదు. రాత్రి చీకటి వల్ల మనం నిద్రావస్థలో ఉంటాం. సూర్యుడు ఉదయించాక... ఆయన ప్రకాశం వల్లనే పనులన్నీ జరుగుతాయి. కాబట్టి అన్ని కార్యాలను ప్రభావితం చేసేది సూర్యుడే. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే... మిగిలిన పండుగలన్నీ చంద్రుని గమనం ఆధారంగా జరుపుకొంటే... సంక్రాంతిని సూర్య గమనాన్ని పరిగణనలోకి తీసుకొని జరుపుకొంటాం. అందుకే ఇది చాలా ముఖ్యమైన రోజు.

**పెద్ద పండుగ**

సంక్రాంతి పండుగ సమయానికి ధాన్యం పొలాల నుంచి ఇంటికి చేరుకుంటుంది. చేతికి వచ్చిన పంటను చూసి రైతులు ఆనందంతో పొంగిపోతారు. కొత్త బియ్యానికి బెల్లం జోడించి పరమాన్నం, అప్పాలు, అలాగే అరిసెలు, చక్కిలాలు లాంటివి తయారు చేస్తారు. తమిళనాడులో కొత్త బియ్యంతో పొంగలి చేస్తారు, అందుకే ఈ పండుగను అక్కడ 'పొంగల్' అని పిలుస్తారు. పంటను ప్రసాదించిన దేవుడికి ధన్యవాదాలు తెలుపుతూ... తాము తయారు చేసిన వాటిని నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ పండగ సందర్భంగా ప్రకృతిని, పశువులను కూడా పూజిస్తారు. మొదటి రోజున భోగీ, రెండో రోజు మకర సంక్రాంతి మూడో రోజు కనుమ... మొత్తంగా ఇది ప్రధానమైన పండుగ. పల్లెల్లో దీన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ధాన్య లక్ష్మికి స్వాగతం చెప్పడానికి ఇంటి గుమ్మాలను మామిడి కొమ్మలతో, పూల దండలతో, వాకిళ్ళను రంగవల్లులతో, వాటిలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలతో అంలకరిస్తారు. సంక్రాంతి జానపద కళా సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, రంగవల్లుల పోటీలు తదితరాలు ఇప్పటికీ సజీవంగా ఉన్నాయి. మూడో రోజు కనుమ రైతులకు అత్యంత ప్రీతిపాత్రమైనది. వ్యవసాయంలో చేదోడువాదోడుగా ఉంటూ ధాన్య రాశులను ఇంటికి తీసుకురావడానికి సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజలు జరుపుతారు.

**సమతుల్యత ప్రధానం**

మానవ చరిత్రలో సంభవించిన అనేక విప్లవాల గురించి మనకు తెలుసు. రాజకీయపరమైనవీ, అసమానతల నిర్మాణం కోసం ఉద్దేశించినవి అయిన ఇలాంటి విప్లవాలతో ఎన్నో సమస్యలకు పరిష్కారాలు సాధ్యమయ్యాయి. కానీ మానవులు సంపూర్ణమైన ఆధ్యాత్మిక ఉన్నతి మాత్రం సాధ్యపడలేదు. అది జరగాలంటే మనలో అంతర్గతంగా విప్లవం లేదా పరివర్తన రావాలి. అలాంటి పరివర్తనకు మనలో నిగూఢంగా ఉన్న మాతృశక్తి అయిన కుండలీని శక్తి మనకు చాలా సాయం చేస్తుంది. సహజయోగ ధ్యాన సాధన ద్వారా లభించే ఆ అంతర్గత పరివర్తనే సహజ సంక్రాంతి. మన సూక్ష్మ శరీరంలో సూర్యుడి స్థానం మన నుదుటి భాగంలోని ఆజ్ఞాచక్రంలో ఉంటుంది. ముందుగా దాన్ని శుభ్రపరచుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే అది సూర్యుడి ద్వారా ప్రభావితం అవుతుంది. ఆజ్ఞాచక్రం సరిగ్గా లేకపోతే మనకు చాలా త్వరగా కోపం వస్తుంది. మనలో క్షమాగుణాన్ని పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే ఆజ్ఞాచక్రాన్ని శుభ్రంగా ఉంచుకోగలం. అందుకే క్షమాగుణం అలవరచుకోవడం చాలా ముఖ్యం. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే... సూర్యచంద్రుల గమన ప్రభావం మనపై బాహ్యంగానే కాదు... అంతర్గత సూక్ష్మ శరీర వ్యవస్థ మీద కూడా ఉంటుంది. మనలో ఎడమవైపున 'ఇడానాడి' అంటే చంద్రనాడి, కుడివైపు 'పింగళానాడి' అంటే సూర్యనాడి ఉంటాయి. సూర్యనాడి క్రియాశక్తిని, చంద్రనాడి ఇచ్ఛాశక్తిని సూచిస్తాయి. మనం శక్తికి మించిన పని చేసినప్పుడు లేదా అతిగా ఆలోచిస్తున్నప్పుడు కుడి భాగం మీద భారం పడుతుంది. శరీరంలో ఉష్ణం ఎక్కువై అది బలహీనపడుతుంది. ఇక ఏ పనీ చేయాలనే కోరిక లేకుండా, ఎప్పుడూ సోమరితనంతో ఉండేవారిలో చంద్రనాడికి, అంటే ఎడమ పార్శ్వానికి సంబంధించి నసమస్యలు వస్తాయి. 'అతి సర్వత్ర వర్జయేత్' అన్నట్టు ఏదీ అతిగా ఉండకూడదు. దీనివల్ల మనలో ఉండే సహజమైన సమతుల్యత విచ్ఛిన్నం అవుతుంది. కాబట్టి మనలోని సూర్యనాడిని, చంద్రనాడిని ప్రతి నిత్యం ధ్యానం ద్వారా సమతుల్య స్థితిలో ఉంచుకోవాలి. అది సహజయోగ ధ్యానం ద్వారా సాధ్యమవుతుంది.

సంపూర్ణమైన ఆధ్యాత్మిక ఉన్నతి సాధించాలంటే మనలో అంతర్గతంగా విప్లవం లేదా పరివర్తన రావాలి. అలాంటి పరివర్తనకు మనలో నిగూఢంగా ఉన్న మాతృశక్తి అయిన కుండలీని శక్తి మనకు చాలా సాయం చేస్తుంది. సహజయోగ ధ్యాన సాధన ద్వారా లభించే ఆ అంతర్గత పరివర్తనే సహజ సంక్రాంతి.

# సప్తసాగరాలే లక్ష్యంగా..!



నాలుగు పదులు దాటిన వయసులో ఈత మొదలుపెట్టారు. కానీ నేడు గజ ఈతగాళ్లను మించిపోయారు. అలలకు ఎదురెళ్లి రికార్డులెన్నో బద్దలు కొట్టారు. యాభై ఒక్క ఏళ్ల వయసులో తాజాగా విశాఖ నుంచి కాకినాడకు బంగాళాఖాతంలో ఈత ప్రారంభించారు... గోలి శ్యామల. విరామ సమయంలో ఈ యాత్ర గురించి... ఒకప్పటి సాధారణ గృహిణి... ఇప్పుడు సాహసనారిగా మారిన ప్రస్థానం గురించి ఆమె 'నవ్య'తో ఇలా చెప్పుకొచ్చారు.

"ఈత కొలనులో నా ప్రయాణం చాలా విచిత్రంగా ప్రారంభమైంది. ఒకప్పుడు నాకు నీళ్లంటే చచ్చేంత భయం. అలాంటిది నేడు మహాసముద్రాల్లో ఈదేస్తున్నానంటే ఒక్కోసారి నాకే ఆశ్చర్యంగా అనిపిస్తుంది. హార్మోన్ల అసమతుల్యత, వ్యాపారంలో నష్టంతో మానసిక ఒత్తిడుల నేపథ్యంలో తీవ్ర అనారోగ్యం పాలయ్యాను. కోమాలోకి వెళ్లాను. ఆసుపత్రి మంచం మీద గట్టి నిర్ణయం తీసుకున్నాను... తిరిగి హాస్పిటల్ గడప తొక్కకూడదని. అదే సమయంలో వేసవి శిబిరం జరుగుతుంటే వెళ్లాను. ఆరోగ్యకరమైన జీవనయానం కోసం ఈత ప్రారంభించాను. అలా అనూహ్యంగా మొదలైన ఈత నేడు నా జీవితంలో భాగమైపోయింది. ఎన్నో మైలు రాళ్లను దాటి... నాకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. మాది తూర్పుగోదావరి జిల్లా సామర్ల కోట అయినా రెండున్నర దశాబ్దాల కిందటే హైదరాబాద్‌లో స్థిరపడ్డాం.

**అలా మొదలైంది...**

మాకు ఒక యానిమేషన్ స్టూడియో ఉండేది. ఇంటి పనులతో పాటు స్టూడియో కూడా చూసుకొనేదాన్ని. ప్రొడ్యూసర్‌గా, క్రియేటివ్ డైరెక్టర్‌గా, రైటర్‌గా సొంతంగా చాలా యానిమేషన్ చిత్రాలు చేశాను. అందులో నష్టాలు రావడంతో స్టూడియో మూసేయాల్సివచ్చింది. అది నన్ను తీవ్ర మానసిక ఒత్తిడిలోకి నెట్టింది. దాంతోపాటు ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. వీటన్నిటి నుంచి బయటపడటానికి నేను ఎంచుకున్న మార్గమే స్విమ్మింగ్. ఈత కొలనులోకి దిగాక స్విమ్మింగ్‌పై ఇష్టం పెరిగింది. దీంతో పోటీల వైపు దృష్టి పెట్టి, సాధన మొదలుపెట్టాను. మూడు నెలలకే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. కాంస్య పతకం నెగ్గాను. అది నాలో ఆత్మవిశ్వాసం నింపింది. ఆ తరువాత నుంచి వెళ్లిన ప్రతి పోటీలో పతకాలు గెలుస్తూనే ఉన్నాను.

**నిరుత్సాహపరిచినా...**

ఈతలో మంచి నైపుణ్యం సాధించాక సాహస క్రీడలపై దృష్టి పెట్టాను. అందులో భాగంగానే 'ఓపెన్ వాటర్' ఈవెంట్‌లో పాల్గొన్నాను. ఇది జాతీయ స్థాయి పోటీ. 1.5 కిలోమీటర్లు. 2019లో విజయవాడ కృష్ణా నదిలో జరిగిన ఆ ఈవెంట్‌లో స్వర్ణ పతకం నెగ్గాను. ఆ తరువాత రెండేళ్లు కూడా తొలి స్థానం నాదే. ఓ ఆంగ్ల పత్రికలో ఇంగ్లిష్ చానల్ ఈదిన వ్యక్తి కథనం నాలో స్ఫూర్తి నింపింది. సప్త సముద్రాల్లో ఈత కొట్టాలని అప్పుడే నిర్ణయించుకున్నాను. నా లక్ష్యం గురించి చెబితే సహచరులు తీవ్రంగా నిరుత్సాహపరిచారు. నా వయసుకు అంతటి సాహసం తగదని కొందరు సలహాలు ఇచ్చారు. అవేవీ పట్టించుకోలేదు. ఆత్మవిశ్వాసంతో అడుగులు వేశాను. అదే ఉత్సాహంతో అత్యంత క్లిష్టమైన బంగాళాఖాతంలోని పాక్ జలసంధిని ఈదాను. శ్రీలంకలోని తలైమన్నారు నుంచి తమిళనాడులోని ధనుష్కోటి వరకు 30 కిలోమీటర్ల దూరం ఇది. ఈ ఘనత సాధించిన తొలి తెలుగు మహిళను నేనే. అది నాలో ఎనలేని స్ఫూర్తి నింపింది. అదే ఏడాది అమెరికాలోని 36 కిలోమీటర్ల కాటలినా చానల్‌ను ఈదాను.

**ఆ స్ఫూర్తితో...**

లక్షద్వీపలో పర్యాటక అభివృద్ధికి ప్రధాని మోదీ ప్రచారం నాకు ప్రేరణనిచ్చాయి. దానికి నావంతు ప్రయత్నంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో లక్ష ద్వీప్‌లో కిల్తాన్ ద్వీపం నుంచి అరేబియా మహాసముద్రంలో 38 కిలోమీటర్ల దూరంలో ఉన్న కద్మత్ ద్వీపానికి ఈత కొట్టాను. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిని నేనే. లక్షద్వీప్ పర్యాటక శాఖ, ఇతరుల మద్దతుతో దీన్ని పూర్తి చేశాను. అంతకుముందు కోల్‌కతా భగీరథ నదిలో 81 కిలోమీటర్లు, బిహార్‌లోని గంగా నదిలో 13 కిలోమీటర్లు ఈదాను.

**విశాఖ నుంచి కాకినాడకు...**


ప్రస్తుతం విశాఖ నుంచి కాకినాడకు బంగాళాఖాతంలో 150 కిలోమీటర్లు ఈదడానికి సిద్ధమయ్యాను. దానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు తీసుకున్నాను. గత నెల 28న విశాఖ రామకృష్ణా బీచ్ వద్ద ఈ సాహస యాత్ర ప్రారంభమైంది. బుధవారానికి వంద కిలోమీటర్లు పూర్తయింది. వాతావరణం అనుకూలిస్తే ఈ నెల 4న పూర్తికావచ్చని అనుకొంటున్నాను. సముద్రంలో ఈతకు ప్రతికూల పరిస్థితులు ఎదురవడంవల్ల కాస్త ఆలస్యమైంది.

ప్రతిరోజూ సూర్యోదయానికి ఈత ప్రారంభిస్తాను. సూర్యాస్తమయానికి ఆపేసి, రాత్రి విశ్రాంతి తీసుకొంటాను. నాకు సహకారంగా నేవీ బోటు వెంట వస్తోంది. గతంలో ఈ దారిలో ఈదినవారు ఎవరూ లేరు. నదులు ఈదేవారు కనిపిస్తుంటారు కానీ... మహాసముద్రాల్లో ఈదేవారు చాలా అరుదు. అదీ మహిళలు ఎవరూ లేరనే చెప్పాలి."






## ఇతర రాష్ట్ర రుచులు మీ కోసం...



శీతాకాలంలో వివిధ రాష్ట్రాల్లో రకరకాలైన వంటలు వండుకుంటూ ఉంటారు. అలాంటి కొన్ని రుచికరమైన పదార్థాలను ఎలా చేయాలో తెలుసుకుందాం.

**బెంగాలీ మాల్పువా**

బెంగాల్‌లో రసగుల్లా, గులాబ్‌జామ్‌లతో పాటుగా మాల్పువాను కూడా ఎక్కువగా తింటారు. ముఖ్యంగా చలికాలంలో ఈ మాల్పువాకు మంచి డిమాండ్ ఉంటుంది. ఈ మాల్పువాను ఎలా చేయాలో తెలుసుకుందాం.

**కావాల్సిన పదార్థాలు:** మైదా– నాలుగు కప్పులు, రవ్వ– ఒక కప్పు, పంచదార– రెండున్నర కప్పులు, ఏలకులు– ఆరు, బేకింగ్ పౌడర్– ఒక స్పూను, చిక్కగా మరగపెట్టిన పాలు– రెండు కప్పులు, నూనె– రెండు కప్పులు, నీళ్లు– తగినన్ని

తయారీవిధానం: ఒక గిన్నెలో మైదా, రవ్వ, ఒక కప్పు పంచదార, ఏలకుల పొడి, బేకింగ్ పౌడర్‌లు వేసి కలపాలి. దానిలో పాలు పోసి ముద్దగా కలపాలి. దీనిపై ఒక మూత పెట్టి అరగంట సేపు ముద్దను నాననివ్వాలి.

ఒక మూకుడులో నూనెను వేడి చేయాలి. మాల్పువా ముద్దను పలుచగా గారెల మాదిరిగా అరచేతిలో ఒత్తాలి. వాటిని ఈ నూనెలో వేయించాలి.

మాల్పువాలను వేయిస్తున్న సమయంలోనే ఒక గిన్నెలో ఒక కప్పు నీళ్లు, ఒక కప్పు పంచదార వేసి పాకం పట్టాలి. బాగా వేగిన మాల్పువాలను ఈ పంచదార పాకంలో వేసి.. కొద్దిగా పాకం పీల్చిన తర్వాత బయటకు తీయాలి.



22 చుక్కలు, 2 వచ్చేవరకు సందుచుక్కలు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in





## 12 లక్షల కోట్లు మటాష్




న్యూఢిల్లీ-నవభూమి:స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో మదుపరులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వరుసగా మూడు రోజులుగా భారీ నష్టాల్లో ట్రేడవుతుండటంతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోతుండటం, త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు నిస్తేజంగా ఉండటంతో గత మూడు రోజుల్లో రూ.12 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. గత మూడు రోజుల్లో సెన్సెక్స్ 820.2 పాయింట్లు లేదా 1.04 శాతం నష్టపోయింది. దీంతో బీఎస్ఈలో లిట్కస్టెన కంపెనీల మార్కెట్ విలువ రూ.12,07,314.99 కోట్లు కరిగిపోయి రూ.4,29,67,835.05 కోట్లు(5 ట్రిలియన్ డాలర్లు)కు తగ్గింది. క్రూడాయిల్ ధరలు పెరుగుతుండటం, డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడం కూడా మార్కెట్ల పతనానికి కారణం.మరోవైపు, వారాంతం ట్రేడింగ్‌లో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 241.30 పాయింట్లు నష్టపోయి 77,378.91 వద్ద ముగియగా, మరో సూచీ నిఫ్టీ 95 పాయింట్లు కోల్పోయి 23,431.50 వద్ద నిలిచింది. మార్కెట్లో ఇండస్ఇండ్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్బీఐ, సన్‌ఫార్మా, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్‌లు అత్యధికంగా నష్టపోయాయి. మరోవైపు, టీసీఎస్ షేరు 6 శాతం పెరిగి టాప్‌గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే పవర్ అత్యధికంగా 3.07 శాతం నష్టపోగా, యుటిలిటీ 2.86 శాతం, రియల్టీ 2.64 శాతం, ఇండస్ట్రీయల్స్ 2.08 శాతం, కమోడిటీస్ 2.05 శాతం, కన్జ్యూమర్ డ్యూరబుల్ 1.98 శాతం నష్టపోయాయి.

## ఈ ఏడాది భారత్ వృద్ధిరేటు అంతంటే.. తేల్చేసిన ఐఎంఎఫ్



న్యూఢిల్లీ-నవభూమి:అంతర్జాతీయంగా స్థిరంగా అభివృద్ధి కొనసాగుతున్నా 2024-25లో భారత వృద్ధిరేటు స్వల్పంగా బలహీన పడవచ్చునని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా పేర్కొన్నారు. అమెరికా వాణిజ్య విధానం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రాంతీయంగా విభేదాలు ఉన్నా, గ్లోబల్ వృద్ధిరేటు నికరంగా ఉంటుదన్నారు. భారత వృద్ధిరేటు బలహీన పడటానికి కారణాలేమీ చెప్పలేదు. ఐఎంఎఫ్ వరల్డ్ ఎకానమీ ఔట్‌లుక్ ప్రకారం అమెరికా వృద్ధిరేటు అంచనాలకన్నా మెరుగ్గా ఉంటుందని చెప్పారు. ఈయూ అభివృద్ధి నిలిచిపోతుందన్నారు.బ్రెజిల్ ఆర్థిక వ్యవస్థపై అధిక ద్రవ్యోల్బణం ప్రభావం చూపుతుందని ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా అన్నారు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద రెండో ఆర్థిక వ్యవస్థ చైనాలో ప్రతికూల ద్రవ్యోల్బణం నెలకొందన్నారు. దేశీయంగా డిమాండ్లకు సవాళ్లు ఎదురవుతాయని చెప్పారు. అన్ని రకాల చర్యలు తీసుకున్నా తక్కువ ఆదాయ దేశాల ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అమలు చేసే సుంకాలు, పన్నులు, నియంత్రణ నిబంధనలను అమల్లోకి తెచ్చినా ప్రతికూల ప్రభావం ఉంటుందన్నారు.ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నది. ద్రవ్యోల్బణంపై పోరుకు వడ్డీరేట్లు కూడా తగ్గించాల్సి ఉంటుంది. ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్.. మెక్సికో, చైనా, కెనడాలపై అదనపు సుంకాలు, పన్నులు ఉంటాయని హెచ్చరించారు.

## ఫిక్స్‌డ్ వడ్డీరేటు తప్పనిసరి: ఆర్బీఐ




ముంబై-నవభూమి: ఈఎంఐ (నెలవారీ వాయిదా సమాన చెల్లింపులు) ఆధారిత వ్యక్తిగత రుణాల్లో ఫిక్స్‌డ్ వడ్డీరేటు ప్రొడక్ట్‌ను కూడా కస్టమర్లకు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని శుక్రవారం బ్యాంకులకు, తమ పరిధిలోని ఇతర ఆర్థిక సంస్థలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆదేశించింది. రుణాల మంజూరు సమయంలో వర్తించే వార్షిక వడ్డీరేటు, వార్షిక పర్సంటేజ్ రేట్ల సమాచారం రుణగ్రహీతలకు తెలియపర్చాలని, రుణ ఒప్పందంలో పేర్కొనాలని కూడా స్పష్టం చేసింది. అప్పు తీసుకున్న తర్వాత ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ రేటు కారణంగా ఈఎంఐ లేదా టెన్యూర్‌లో ఏదైనా పెరుగుదల ఉన్నా ఆ సమాచారాన్ని రుణగ్రహీతకు చెప్పాలన్నది. అసలు, వడ్డీ బకాయిలు, మిగిలిన ఈఎంఐల వివరాలనూ మూడు నెలలకోసారి అందజేయాలని ఆర్బీఐ రుణదాతలకు సూచించింది.

## ఈ స్కామ్ విషయంలో జాగ్రత్త.. అకౌంట్లో డబ్బులు పడ్డాయని సంబరపడితే..




న్యూఢిల్లీ-నవభూమి:రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీతో పాటు కొత్త కొత్త స్కామ్‌లు కూడా పుట్టుకొస్తున్నాయి. యూపీఐ , నెట్ బ్యాంకింగ్ అందుబాటులోకి వచ్చిన తర్వాత బ్యాంక్‌కి వెళ్లే పని తప్పింది. అందరూ మొబైల్స్ ద్వారానే ఆర్థిక లావాదేవీలను చక్కబెట్టుకుంటున్నారు. దీంతో సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. వాటిని అరికట్టడానికి ఎన్న జాగ్రత్తలు తీసుకుని, ఎంతగా అవగాహన పెంచుతున్నా.. మోసగాళ్లు కొత్త కొత్త రూట్లు కనిపెట్టి వినియోగదారులను దోచుకుంటున్నారు. తాజాగా జంప్డ్ డిపాజిట్ స్కామ్‌వెలుగులోకి వచ్చింది.

జంప్డ్ డిపాజిట్ స్కామ్ పేరుతో ఇటీవల సైబర్ నేరగాళ్లు అమాయకులను నిండా ముంచేస్తున్నారు. ఇటీవల ఇలాంటి మోసాల బారినపడుతోన్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇంతకీ ఏంటీ జంప్డ్ డిపాజిట్ స్కామ్.? ఈ స్కామ్ బారిన పడకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

**జంప్డ్ డిపాజిట్ స్కామ్ అంటే ఏంటి..**ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతీ ఒక్కరూ యూపీఐ సేవలను వినియోగిస్తున్నారు. చిన్న టీ కొట్టు నుంచి పెద్ద పెద్ద షోరూమ్‌ల వరకు డిజిటల్ పేమెంట్స్‌ను యాక్సెప్ట్ చేస్తుండడంతో పేటీఎమ్, ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్స్ ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. బ్యాంక్ బ్యాలెన్స్ చెకింగ్ కూడా యూపీఐ ద్వారానే చేస్తున్నారు. దీనినే కేటుగాళ్లు అస్త్రంగా చేసుకుంటున్నారు. అసలు ఈ స్కామ్ ఎలా జరుగుతుందంటే.. ముందుగా గుర్తు తెలియని వ్యక్తి నుంచి యూపీఐ ద్వారా కొంత మొత్తంలో డబ్బులు పంపిస్తారు. మీకు మెసేజ్ రాగానే డబ్బులు ఎలా వచ్చాయో తెలుసుకునేందుకు యూపీఐ యాప్ ఓపెన్ చేసి బ్యాలెన్స్ చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. యూపీఐ పిన్ నెంబర్ ఎంటర్ చేస్తారు.బ్యాలెన్స్ చెక్ చేసే సమయంలోనే యూపీఐ ఐడీలకు పేమెంట్స్ లింక్‌లను పంపించి సైబర్ నేరగాళ్లు డబ్బులు దోచేస్తున్నారు. అలాంటి లింక్స్ ఓపెన్ చేసి పేమెంట్స్ చెక్ చేసుకోవడానికి ప్రయత్నించారో మీ ఖాతా మొత్తం ఖాళీ అయిపోతుంది. తాజాగా టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్.. ఈ జంప్డ్ డిపాజిట్ స్కామ్ గురించి అవగాహన కల్పించే ఒక వీడియోను షేర్ చేశారు.

## పోస్టాఫీస్ అద్భుత పథకం.. రోజుకు వందల్లో పెట్టుబడితో లక్షల్లో లాభం..




న్యూఢిల్లీ-నవభూమి:డబ్బుల్ని సంపాదించడమే కాదు.. పొదుపు చేసి.. దానిని పెట్టుబడి పెట్టడం తెలిసుండాలి. ఎందులో ఇన్వెస్ట్ చేయాలనేది ఇంకా కీలకం. రిస్క్ లేకుండా రిటర్న్స్ కోసం అయితే.. పోస్టాఫీసు నుంచి ఎన్నో అద్భుతమైన పథకాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో ఒకటి నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్. ఇక్కడ కనీసం నెలకు రూ. 100 పెట్టుబడితో చేరొచ్చు. గరిష్ట పరిమితి లేదు.

పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ మీరు నెలకు రూ. 5 వేలు లేదా రూ. 10 వేలు ఆదా చేయాలనుకుంటున్నారా.? అయితే ఎక్కడ ఇన్వెస్ట్ చేయాలో మీకు తెలియట్లేదా? కంగారొద్దు. మీరు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న పోస్టాఫీస్ పథకాల్లో నెలకు ఇంత మొత్తం ఇన్వెస్ట్ చేయడం ద్వారా మెచ్యూరిటీకి లక్షల్లో రిటర్న్స్ పొందే అవకాశం ఉంటుంది. ఇక్కడ చిన్న మొత్తాల్లో డబ్బులు ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ మద్దతు ఉంటుంది కాబట్టి ఎలాంటి రిస్క్ లేకుండా గ్యారెంటీగా రిటర్న్స్ పొందొచ్చు. పోస్టాఫీసు పథకాలు చాలానే ఉన్నప్పటికీ.. అన్నీ వేటికవే ప్రత్యేకతల్ని కలిగి ఉంటాయి. మహిళల కోసం, ఆడపిల్లల కోసం, ఉద్యోగుల కోసం, సీనియర్ సిటిజెన్ల కోసం ఇలా చాలానే పథకాలు ఉన్నాయి. ఇందులో ఒక పథకం గురించి మనం ఇప్పుడు చూద్దాం.

ఇదే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్. దీంట్లో ప్రస్తుతం జనవరి- మార్చి త్రైమాసికానికి గానూ వడ్డీ రేటు 6.7 శాతంగా ఉంది. కనీసం రూ. 100 నుంచి ఇందులో పెట్టుబడులు పెట్టొచ్చు. గరిష్ట పరిమితి ఏం లేదు. సింగిల్‌గా లేదా జాయింట్‌గా ఈ పథకంలో చేరేందుకు అవకాశం ఉంది. మైనర్ పేరిట గార్డియెన్ అకౌంట్ తెరవొచ్చు. పదేళ్లు పైబడిన వారు సొంతంగా అకౌంట్ తెరవొచ్చు. ఎన్ని అకౌంట్లు అయినా ఓపెన్ చేయొచ్చు.

అయితే ఇక్కడ పెట్టుబడులపై లోన్ కూడా తీసుకోవచ్చు. అకౌంట్ తెరిచిన మూడేళ్ల తర్వాత ముందస్తుగా అకౌంట్ ఉపసంహరించుకోవచ్చు. ఇక మెచ్యూరిటీ పీరియడ్ ఐదేళ్లుగా ఉంది. అకౌంట్ మెచ్యూరిటీ తర్వాత మరో ఐదేళ్లు పొడిగించుకునే అవకాశం ఉంది. అంటే మొత్తం పది సంవత్సరాలు ఇన్వెస్ట్ చేయొచ్చు.ఉదాహరణకు ఇప్పుడు మనం ఇందులో నెలకు రూ. 5 వేల చొప్పున ఇన్వెస్ట్ చేస్తే.. 6.7 శాతం వడ్డీ రేటు ప్రకారం.. ఐదేళ్లకు మీ పెట్టుబడి రూ. 3 లక్షలు కాగా.. వడ్డీ రూపంలో రూ. 56,830 వస్తుంది. అదే మరో ఐదేళ్లు పొడిగిస్తే అప్పుడు చేతికి రూ. 8,54,272 వస్తుంది. ఇక్కడ వడ్డీతోనే రూ. 2.54 లక్షలు అందుకోవచ్చు. నెలకు 5 వేలు అంటే.. రోజుకు రూ. 166 చొప్పున ఆదా చేస్తే సరిపోతుంది. ఇదే నెలకు రూ. 10 వేలతో చూస్తే.. ఐదేళ్లకు వడ్డీతోనే రూ. 1.13 లక్షలు అందుకోవచ్చు. అదే మరో ఐదేళ్లు పొడిగిస్తే ఇక్కడ రూ. 5 లక్షలకుపైగా వడ్డీ పొందొచ్చు. అయితే నెలకు రూ. 15 వేలు, రూ. 20 వేలు ఇలా ఎంతైనా మీ స్తోమతను

### వరుసగా పెరుగుతున్న బంగారం ధరలు..

## ఇప్పుడు తులం గోల్డ్ రేటు ఎంతంటే?



న్యూఢిల్లీ-నవభూమి:బంగారం కొనాలనుకునే వారికి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. రేట్లు ఇటీవల భారీగా పెరుగుతున్నాయి. దేశీయంగా, అంతర్జాతీయంగా ఇదే తీరు కనిపిస్తోంది. వరుస సెషన్లలో దూసుకెళ్తుండటం గమనార్హం. ప్రస్తుతం ఎక్కడ గోల్డ్, సిల్వర్ రేట్లు ఇప్పుడు ఎలా ఉన్నాయనేది మనం తెలుసుకుందాం.

పండగ వేళ పసిడి ప్రియులకు షాక్ తగులుతోంది. రేట్లు భారీగా పెరుగుతున్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్లో.. అదే విధంగా దేశీయ మార్కెట్లో కూడా పసిడి రేట్లు వరుసగా పెరుగుతూ పోతూనే ఉన్నాయి. ఇప్పుడు ఇంటర్నేషనల్ మార్కెట్లో చూస్తే గత 3-4 రోజులుగా గోల్డ్ రేట్లు పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2690 డాలర్లపైన ట్రేడవుతోంది. స్పాట్ సిల్వర్ రేటు కూడా 30.40 డాలర్లపైన కొనసాగుతోంది. కిందటి సెషన్‌తో పోలిస్తే ఇవి భారీగా పెరిగాయని చెప్పొచ్చు. ఇక ఇదే సమయంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 86.18 వద్ద ఉంది. ఇది ఆల్ టైమ్ కనిష్ట స్థాయి అని చెప్పొచ్చు. ఇంటర్నేషనల్ మార్కెట్లో పెరిగిన క్రమంలోనే దేశీయంగా బంగారం, వెండి ధరల గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.

దేశీయంగా హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం 22 క్యారెట్స్ గోల్డ్ రేటు రూ. 250 పెరిగింది. దీనికి ముందు రెండు వరుస సెషన్లలో కూడా పెరిగిందని చెప్పొచ్చు. ఈ క్రమంలో రూ. 100, రూ. 350 చొప్పున పెరగ్గా.. తాజాగా రూ. 250 ఎగబాకింది. దీంతో ఇప్పుడు ప్రస్తుతం తులం బంగారం ధర రూ. 72,850 కి చేరింది. 3 రోజుల్లో 10 గ్రాముల బంగారం ధర రూ. 700 పెరిగిందన్నమాట. ఇక 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర విషయానికి వస్తే కూడా రూ. 270 పెరగడంతో ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో తులం గోల్డ్ రేటు రూ. 79,470 వద్ద ఉంది .

హైదరాబాద్ బాటలోనే ఢిల్లీలో కూడా గోల్డ్ రేట్లు పెరిగాయి. ఇక్కడ 22 క్యారెట్స్ పుత్తడి ధర రూ. 250 పెరిగి తులం రూ. 73 వేల వద్ద ఉంది. ఇంకా 24 క్యారెట్ల స్వచ్ఛమైన గోల్డ్ ధర రూ. 270 పెరగడంతో ప్రస్తుతం 10 గ్రాములకు రూ. 79,620 వద్ద కొనసాగుతోంది. సాధారణంగానే హైదరాబాద్ కంటే ఢిల్లీలో బంగారం ధర ఎక్కువగా ఉంటుంది. స్థానిక పన్ను రేట్లు సహా ఇతర అంశాలు ఇందుకు దోహదం చేస్తుంటాయి.ఇక బంగారం ధరలు పెరిగిన నేపథ్యంలో వెండి ధరలు కూడా పుంజుకున్నాయి. ఢిల్లీలో రూ. 1000 పెరగడంతో కేజీకి ప్రస్తుతం రూ. 93,500 వద్ద ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ నగరంలో రూ. 1000 ఎగబాకగా.. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 1,01,000 వద్ద ట్రేడవుతోంది. వెండి ధరలు మాత్రం ఢిల్లీలోనే కాస్త తక్కువగా ఉంటాయి.

## విద్యా రుణాలు ఎన్ని రకాలు.. వీటికి ఎలా అప్లై చేయాలో తెలుసా...



న్యూఢిల్లీ-నవభూమి:ప్రస్తుత కాలంలో ప్రధాన నగరాల్లో ఒకటో తరగతికే కొన్ని స్కూల్స్ లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తే ఇక ఉన్నత విద్యకు అయ్యే ఖర్చు గురించి ఆలోచిస్తే కోట్లు అవుతాయని చెప్పవచ్చు. ప్రవేశ పరీక్షల కోసం కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు ఫీజులు, ఆ తర్వాత కాలేజీ ఫీజులు, జీవన వ్యయాలు మొదలైనవి విద్యార్థుల తల్లిదండ్రులపై భారంగా మారుతున్నాయి. మీరు విదేశాలలో చదువుకోవాలనుకుంటే, ఈ మొత్తం ఇంకా గణనీయంగా పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో విద్యా రుణం చాలా ముఖ్యమైనదని చెప్పవచ్చు.

ఈ నేపథ్యంలో విద్యార్థి తన చదువు పూర్తయి, ఉద్యోగం పొందిన తర్వాత కూడా ఈ రుణాన్ని తిరిగి చెల్లించవచ్చు. మన దేశంలో వీటి కోసం రూ. 10 లక్షల నుంచి కోటి రూపాయల వరకు విద్యా రుణాలు పలు బ్యాంకులు అందిస్తున్నాయి. అయితే ప్రస్తుతం మనకు ఎన్ని రకాల విద్యా రుణాలు ఉన్నాయి. వాటి లక్షణాలు ఏంటి, ఎలా దరఖాస్తు చేసుకోవాలనేది ఇక్కడ తెలుసుకుందాం.

**ఎన్ని రకాల విద్యా రుణాలు ఉన్నాయి?**

**అండర్ గ్రాడ్యుయేట్ రుణాలు:** ఉన్నత పాఠశాల తర్వాత కళాశాల చదువులకు నిధులు సమకూర్చుకోవడానికి మీరు ఈ రుణాన్ని తీసుకోవచ్చు

**పోస్ట్ గ్రాడ్యుయేట్ రుణాలు:** అండర్ గ్రాడ్యుయేట్ చదువులు పూర్తి చేసిన తర్వాత, మీరు తదుపరి చదువుల కోసం ఈ రుణాన్ని పొందవచ్చు

**వృత్తి అభివృద్ధి రుణాలు:** నైపుణ్యాలు, ధృవపత్రాలు, వృత్తిని అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన కోర్సుల కోసం

తల్లిదండ్రుల రుణం: తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం తల్లిదండ్రుల రుణం తీసుకోవచ్చు

**విద్యా రుణం ప్రయోజనాలు, లక్షణాలు**

మీరు విద్యా రుణం కింద రూ. 1 కోటి వరకు రుణం పొందవచ్చు.

దీనికి సౌకర్యవంతమైన తిరిగి చెల్లించే వ్యవధి ఉంటుంది

ఇక్కడ గరిష్టంగా తిరిగి చెల్లించే వ్యవధి 15 సంవత్సరాలు మాత్రమే

విద్యార్థులు భారతదేశంలో, విదేశాలలో ఎక్కడైనా చదువు కోసం రుణం తీసుకోవచ్చు

మీరు విదేశాలలో చదువుకోవడానికి వీసా పొందకముందే కొంతమంది రుణదాతలు కొంత మొత్తాన్ని చెల్లిస్తారు

**దీని ప్రక్రియ సులభం**

మహిళా విద్యార్థులు, బ్యాంకు ఉద్యోగుల పిల్లలకు కూడా డిస్కౌంట్ లభిస్తుంది

కోర్సు పూర్తయిన తర్వాత 1 సంవత్సరం వరకు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు

**ఆన్‌లైన్‌లో ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**

మీకు నచ్చిన సంబంధిత బ్యాంకు వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయండి

వెబ్‌సైట్ నుంచి విద్యా రుణ విభాగానికి వెళ్లండి

అవసరమైన మొత్తం సమాచారంతో దరఖాస్తు ఫారమ్ నింపండి

గుర్తింపు, చిరునామా రుజువు, విద్యా పత్రాలు వంటి అవసరమైన అన్ని పత్రాలను సమర్పించండి

దీని తర్వాత బ్యాంక్ మీ దరఖాస్తును ధృవీకరిస్తుంది

మీ వివరాలతో బ్యాంకు వారు సంతృప్తి చెందిన తర్వాత, మీ ఖాతాకు ఆయా మొత్తాన్ని బదిలీ చేస్తారు

### సామాన్యులకు బంపరాఫర్.. రూ. 250తోనే సిప్..

## మరోసారి సెబీ కీలక ప్రకటన.. బంపర్ రిటర్న్స్!




న్యూఢిల్లీ-నవభూమి:మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఇక్కడ లాంగ్ రన్‌లో మంచి రిటర్న్స్ వస్తుండటమే దీనికి కారణం. ఇంకా దేశంలో క్రమానుగత పెట్టుబడుల్ని మరింత ప్రోత్సహించే దిశగా.. సామాన్య ప్రజలకు అందుబాటులో ఈ పథకాల్ని తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు సెబీ చీఫ్ మాధవి పురి తెలిపారు. రూ. 250 సిప్ తేనున్నట్లు వెల్లడించారు.

ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం దీంట్లో కనీసం రూ. 500 తో సిప్ చేసేందుకు అవకాశం ఉంది. ఇప్పటికీ రూ. 500 అంటే చాలా మందికి, చిన్న చిన్న పనులు చేసుకునే వారికి కష్టంగానే ఉంటుంది. అందుకే ఈ సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ను మరింత ప్రోత్సహించేందుకు.. సామాన్య ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు సెబీ చీఫ్ మాధవి పురి చెప్పారు. ఇందుకోసం త్వరలోనే రూ. 250 సిప్ చేసే వీలు కలుగుతుందని .. వీలైనంత త్వరలోనే దీనిని తీసుకొస్తామని ఆమె గతంలో చెప్పగా మరోసారి పునరుద్ఘాటించారు. అతిత్వరలోనే రూ. 250 సిప్ ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. తక్కువ సిప్‌తో కూడా లాంగ్ రన్‌లో ఎక్కువ రాబడి అందుకునే అవకాశం ఉంటుంది.ఇంకా చిన్న, మధ్య స్థాయి కంపెనీల బోర్డు ప్రతిపాదనలకు అనుమతులు ఇచ్చే సమయం తగ్గించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు మాధవి పురి. %హావీజు% ఇష్యూలకు అనుమతులు ఇచ్చేందుకు సెబీకి 3 నెలల సమయం పడుతుందని.. టెక్ టూల్స్‌ను మరింత వినియోగించి సమయం తగ్గిస్తామని శుక్రవారం రోజు సెబీకి చెందిన నిర్వహించిన సదస్సులో ఆమె వెల్లడించారు. మరోవైపు మ్యూచువల్ ఫండ్ సంస్థల కొత్త ఆఫర్లకు కూడా వేగంగా అనుమతులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టాక్ మార్కెట్స్ రూ. 14.27 లక్షల కోట్ల మేర సమీకరించనున్నట్లు పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సమీకరించిన రూ .11.8 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 21 శాతం ఎక్కువని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 9 నెలల్లో మొత్తం మీద రూ. 10.7 లక్షల కోట్ల వరకు సంస్థలు సమీకరించాయని.. జనవరి- మార్చితో కలిపి రూ. 14.27 లక్షల కోట్లకు చేరొచ్చని అంచనా వేశారామె.ఇటీవలి కాలంలో మ్యూచువల్ ఫండ్లలో చాలా మంది ఇన్వెస్ట్ చేస్తున్నారు. కనీసం రూ. 500 సిప్ చేసే వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇలా పెట్టుబడులు పెట్టినా కూడా దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందుకునేందుకు అవకాశం ఉంది. ఇక్కడ ప్రధానంగా కాంపౌండింగ్ ఎఫెక్ట్ కీలక పాత్ర పోషిస్తుంటుంది.

## ఒకే ఐటీఆర్.. ఓ గేమ్ ఛేంజర్.. దంపతులకు సంయుక్త ఐటీ రిటర్న్




న్యూఢిల్లీ-నవభూమి: మరో మూడు వారాల్లో కేంద్ర బడ్జెట్ రానున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పద్దును ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) తమ ప్రీ-బడ్జెట్ మెమరాండంలో కేంద్ర ప్రభుత్వానికి ఓ సూచన చేసింది. నూతన పన్ను విధానంలో భార్యాభర్తలకు ఒకే ఆదాయ పన్ను రిటర్న్ (ఐటీఆర్)ను కలిసి దాఖలు చేసే అవకాశం కల్పించాలన్నదే ఆ సూచన. ఈ జాయింట్ ట్యాక్సేషన్ స్కీం కుటుంబాలకు లాభిస్తుందని, అంతేగాక పన్ను ఎగవేతలకూ చెక్ పెట్టినట్టవుతుందని పేర్కొన్నది. 'కొత్త పన్ను విధానంలో పైండ్లెన ట్యాక్స్ పేయర్ జంటలకు తమ భాగస్వామితో కలిసి సంయుక్త ఐటీఆర్ దాఖలును ఎంచుకొనే వీలు కల్పించాలి. అలాగే వేర్వేరుగా ఐటీఆర్‌లను దాఖలు చేసే అవకాశం కూడా ఇవ్వాలి' అని ఐసీఏఐ సూచించింది. ఏది ఎంచుకుంటారో ట్యాక్స్ పేయర్స్‌కే వదిలేయాలన్నది.

ఇప్పటిదాకా..ఐటీఆర్ దాఖలు చేసే పన్ను చెల్లింపుదారులకు ప్రస్తుతం పాత, కొత్త పన్ను విధానాలను ఎంచుకొనే వెసులుబాటు ఉన్నది. కొత్త పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ.3 లక్షలదాకా ఉంటే ఎటువంటి పన్నులూ చెల్లించనక్కర్లేదన్న విషయం తెలిసిందే. అయితే ఈ జాయింట్ ఐటీఆర్ ట్యాక్స్ పేయర్స్‌కు దాన్ని రెట్టింపు చేయాలని, పన్ను మినహాయింపును రూ.6 లక్షలకు పెంచాలని ఐసీఏఐ సూచించింది. ఇక పాత పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలదాకా పన్ను మినహాయింపున్నది. ఈ క్రమంలోనే జాయింట్ ఐటీఆర్ ప్రతిపాదనను ఐసీఏఐ తీసుకురాగా, జీవన వ్యయాలు పెరిగినందున పన్ను మినహాయింపును కూడా పెంచాల్సిన అవసరం ఉందని గుర్తుచేస్తున్నది. దీంతో ఇప్పుడిది సోషల్ మీడియాలో ట్రెండింగ్ ఉన్నది.

ఇదీ సంగతి..నిజానికి దంపతులకు జాయింట్ ట్యాక్సేషన్ అనేది కొత్తదేమీ కాదు. ఆయా అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్నదే. అమెరికా, బ్రిటన్‌లలో భార్యాభర్తలు సంయుక్తంగా ఆదాయ పన్ను రిటర్నును దాఖలు చేసే వీలున్నది. దీనివల్ల విడివిడిగా ఐటీఆర్‌లను దాఖలు చేస్తున్నవారితో పోల్చితే పన్ను మినహాయింపు, పన్ను శ్లాబులు పెరుగుతుండటంతో చాలామంది జాయింట్ ఐటీఆర్‌లనే ఎంచుకొని పన్ను భారాన్ని తగ్గించుకుంటున్నారు. ఈ క్రమంలో భారత్‌లోనూ దంపతులకు జాయింట్ ఐటీఆర్ దాఖలుకు అవకాశమిస్తే కుటుంబాలపై పన్ను భారం తగ్గి, ఆర్థికంగా కొంత ఊరట లభిస్తుందని, గృహస్తులకు మేలు జరిగితే దేశ ఆర్థిక వ్యవస్థకూ జరుగుతుందని ఐసీఏఐ అభిప్రాయపడుతున్నది.

**పన్ను రేట్లు తగ్గాలి: అసోచామ్**

రాబోయే బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లను తగ్గించడంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తప్పక దృష్టి సారించాలని అసోచామ్ తమ ముందస్తు బడ్జెట్ నివేదికలో అభిప్రాయపడింది. కార్పొరేట్ పన్ను రేట్లు ఇతర దేశాలతో పోల్చితే పోటీగానే ఉన్నాయన్న ఈ వ్యాపార, పారిశ్రామిక సంఘం.. వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లు మాత్రం తగ్గాల్సిన అవసరం ఉందని గట్టిగా పేర్కొనడం గమనార్హం. గరిష్ఠంగా హాంకాంగ్‌లో 15 శాతం, శ్రీలంకలో 18 శాతం, సింగపూర్‌లో 22 శాతం, బంగ్లాదేశ్‌లో 25 శాతంగా ఉన్నాయని గుర్తుచేసింది.

**ఐసీఏఐ సూచనలివే..**

జాయింట్ ఐటీఆర్ ట్యాక్స్ పేయర్స్‌కు వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపుంటే పన్ను మినహాయింపు.

సర్‌చార్జ్ వర్తింపు పరిమితి రూ.50 లక్షల నుంచి రూ.కోటికి పెంపు.

వార్షిక ఆదాయం కోటి-రూ.2 కోట్ల మధ్య ఉంటే సర్‌చార్జ్ 10%.

రూ.2-4 కోట్ల మధ్య ఉంటే 15%.

రూ.4 కోట్లు దాటితే సర్‌చార్జ్ 25%.

ఉద్యోగులైతే భార్యాభర్తలిరువురికీ స్టాండర్డ్ డిడక్షన్‌ను వర్తింపజేయాలి.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 హైదరాబాద్ ఆదివారం 12 । జనవరి । 2025

# బీజేపీ సీఎం అభ్యర్థి ఆయనే.. కేజ్రీ వెల్లడి



**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే దానిపై 'ఆప్' కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన క్లెయిమ్ చేశారు. బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా రమేష్ బిధూరి )ని అధికారికంగా ఆ పార్టీ ఒకటి, రెండ్రోజుల్లో ప్రకటించనున్నట్టు తనకు తెలిసిందని కేజ్రీవాల్ చెప్పారు.'రమేష్ బిధూరిని సీఎం అభ్యర్థిగా ఒకటి రెండ్రోజుల్లో బీజేపీ ప్రకటించనున్నట్టు మాకు సమాచారం ఉంది. రమేష్ బిధూరికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఒక ఎంపీగా ఆయన ఢిల్లీ అభివృద్ధికి ఏం చేశారో, ఢిల్లీ పట్ల ఆయన విజన్ ఏమిటో చెప్పాలి" అని కేజ్రీవాల్ తెలిపారు. అధికారంగా బిధూరి పేరు ప్రకటించిన తర్వాత బీజేపీ, ఆప్ ముఖ్యమంత్రుల మధ్య ఢిల్లీ ప్రజల ముందు డిబేట్ కూడా ఉండాలని అన్నారు. 15 రోజుల్లో 13,000 మంది కొత్త ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితాలో కొత్తగా భారీ సంఖ్యలో ఓటర్లు నమోదు కావడంపై కేజ్రీవాల్ మరోసారి ఆందోళన వ్యక్తం చేశారు. గత డిసెంబర్ 15, జనవరి 8వ తేదీ మధ్య 15 రోజుల కాలంలో 13,000 కొత్త ఓటర్లు వచ్చి చేశారని చెప్పారు. పొరుగు రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్ నుంచి కొత్త ఓటర్లను తెచ్చారని, ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు బిజేపీ పథకం ప్రకారం ముందుకు వెళ్తోందని ఆరోపించారు. "ఇంత తక్కువ వ్యవధిలో 13,000 కొత్త ఓటర్లు ఎలా ప్రత్యక్షమయ్యారు. ఫేక్ ఓటర్ రిజిస్ట్రేషన్ కోసం యూపీ, బీహార్ నుంచి ఈ ఓటర్లను పట్టుకొచ్చారు.

## కుప్పకూలిన నిర్మాణంలోని భవనం.. శిథిలాల కింద 35 మంది..



**న్యూఢిల్లీ-నవభూమి:** కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో పెను ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో నిర్మాణంలో ఉన్న లింటెల్ కూలిపోయింది. ఈ ఘటనలో 35 మందికి పైగా కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారు. వారిలో చాలా మందిని అధికారులు రక్షించారు. ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న భవనం శుక్రవారం ఆకస్మాత్తుగా కూలిపోయింది. దీంతో శిథిలాల కింద డజన్ల కొద్దీ కార్మికులు చిక్కుకున్నారు. స్టేషన్‌లో సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా రెండంతస్తుల భవనం పనులు జరుగుతుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో దాదాపు 35 మంది ఉద్యోగులు ఘటనా స్థలంలో ఉన్నారు. ప్రమాదం నేపథ్యంలో వెంటనే అప్రమత్తమైన రైల్వే, పోలీసులు పరిపాలనా అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 23 మంది కార్మికులను శిథిలాల నుంచి రక్షించి బయటకు తీశారు.

# అధికార పార్టీ ఎమ్మెల్యే అనుమానాస్పద మృతి.. తలలో 2 బుల్లెట్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** పంజాబ్ ఆప్ ఎమ్మెల్యే అనుమానాస్పదరీతిలో మృతి చెందారు. లుథియానా వెస్ట్ ఎమ్మెల్యేగా ఉన్న గుర్‌ప్రీత్ గోగీ శుక్రవారం అర్ధరాత్రి ప్రాణాలు కోల్పోయారు. ఆయన తలలో రెండు బుల్లెట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే ప్రమాదవశాత్తు తుపాకీ పేలినట్లు గుర్‌ప్రీత్ గోగీ కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే అనుమానాస్పద రీతిలో ప్రాణాలు కోల్పోవడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. లుథియానా వెస్ట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆప్ ఎమ్మెల్యే గుర్‌ప్రీత్ గోగీ (58) శుక్రవారం అర్ధరాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఎమ్మెల్యే గుర్‌ప్రీత్ గోగీకి.. బుల్లెట్ గాయాలు అయ్యాయని.. ఆయనను డీఎంసీ ఆస్పత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. ఆయన తలలో రెండు బుల్లెట్‌లు ఉన్నాయని అధికారులు గుర్తించారు. అయితే గుర్‌ప్రీత్ గోగీ.. తుపాకీ ప్రమాదవశాత్తు పేలినట్లు ఆయన కుటుంబ సభ్యులు వివరించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీసీపీ కుల్దీప్ సింగ్ చాహల్ వెల్లడించారు. 2022లో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరిన గుర్‌ప్రీత్ గోగీ.. లుథియానా నియోజకవర్గం నుంచి 2 సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అయితే ఎమ్మెల్యే మృతిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనా లేక ఎవరైనా అతనిపై కాల్పులు జరిపారా అని పోలీసులు ఆరా తీస్తున్నారు. కుటుంబ సభ్యులు మాత్రం.. రాత్రి 12 గంటల సమయంలో తన ఇంట్లో లైసెన్స్ కలిగి ఉన్న ప్రమాదవశాత్తు తుపాకీ పేలడంతోనే బుల్లెట్లు తలలోకి దూసుకెళ్లి మరణించారని చెబుతున్నారు.

ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే డీసీపీ జితేంద్ర జోర్వాల్, పోలీస్ కమిషనర్ కుల్దీప్ చాహల్ డీఎంసీ ఆస్పత్రికి వెళ్లారు. పోస్టుమార్టం తర్వాత ఎమ్మెల్యే గుర్‌ప్రీత్ గోగి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని పోలీసులు తెలిపారు. ఆప్ రాజ్యసభ ఎంపీ సంత్ బల్బీర్ సింగ్ సీచెహల్‌ను.. శుక్రవారం గోగి కలవడంతోపాటు ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆప్‌లో చేరకముందు పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు గుర్‌ప్రీత్ గోగి పీఎస్ఐఈసీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అతను 2014 నుంచి 2019 వరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగానూ పనిచేశారు. గురుప్రీత్ గోగి మృతి వార్త విని తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని.. పంజాబ్ మంత్రి హర్దీప్ సింగ్ ముండియన్ వెల్లడించారు. ఆమ్ ఆద్మీ పార్టీకి, వ్యక్తిగతంగా తనకు గోగి మరణం తీరనినష్టమని పేర్కొన్నారు. గోగి తనకు అన్న లాంటివాడని మంత్రి హర్దీప్ సింగ్ పేర్కొన్నారు.

## రాముడు ఉంటే దేశం ఉంది, దేశం ఉంటే రాముడు ఉన్నాడు: యోగి



**అయోధ్య-నవభూమి:** అయోధ్యలో రామమందిర తొలి వార్షికోత్సవం కన్నులపండువగా శనివారం మొదలైంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ వేడుకలను ప్రారంభించారు. ప్రజలందరికీ రామాలయ ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "రాముడు ఉంటే దేశం ఉంది, దేశం ఉంటే రాముడు ఉన్నాడు" అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన నినాదాన్ని యోగి ఆదిత్యనాథ్ గుర్తు చేశారు. 2014 నుంచి అయోధ్య నగరాభివృద్ధిని హైలైట్ చేస్తూ, ప్రవాహంలా భక్తులు, యాత్రికులు తరలివస్తుండటం వేడుకల వైభవాన్ని పెంచుతోందని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ యోగి చెప్పారు."అయోధ్యకు ప్రతిరోజు 1.5 నుంచి 2 లక్షల మంది భక్తులు విచ్చేస్తున్నారు. 2014కు ముందు అయోధ్యలో కరెంటు కూడా లేదు. పారిశుద్ధ్యం ప్రసక్తే లేదు. అయోధ్యలో విమానాశ్రయంలో లేదు. ఈరోజు అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చింది. నాలుగు లేన్లు, ఆరు లేన్ల రోడ్ల నిర్మాణం జరిగింది. సరయూ నదీ ఘాట్‌లు యావద్దేశంలోని టూరిస్టులను ఆకర్షిస్తున్నాయి" అని యోగి అన్నారు.సమాజం ఎందుకు విడిపోయి ఉంది? ఆలయం లేకుండా సుదీర్ఘం కాలం రాముడు, మన దేవుళ్లు ఎందుకు ఉండిపోవాల్సి వచ్చింది? అనేది ప్రజలు ఆలోచించాలని ఆదిత్యనాథ్ కోరారు. ప్రజలు ఐక్యంగా ఉండాలని, కులం పేరుతో విడిపోరాదని సూచించారు. "మనమంతా కలిసి ఉంటేనే, సనాతన ధర్మం బలంగా ఉంటుంది. మన దేశం పటిష్టంగా నిలుస్తుంది" అని యోగి అన్నారు. కులం పేరుతో విడిపోతో మన దేవుళ్లకీ ఇదే పరిస్థితి ఎదురవుతుందని, మన అక్కచెల్లెళ్లుకు ఇబ్బందులు ఏర్పడతాయని హితవు పలికారు. కాగా, దీనికి ముందు యోగి ఆదిత్యనాథ్ రామజన్మభూమికి చేరుకుని రామాలయం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. 'ప్రాణ్ ప్రతిష్ఠ ద్వాదశి' ఉత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు అయోధ్యలో ప్రత్యేక సాంస్కృతిక, రెలిజియస్ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## మహా కుంభమేళాలో ఆధ్యాత్మికంతోపాటు శాస్త్రీయ ప్రాముఖ్యత కూడా..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ ఏడాది ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్ రాజ్‌లో జరగనున్న మహా కుంభమేళా ప్రాముఖ్యత గురించి అనేక గ్రంథాలు, ఇతిహాసాలలో కూడా ఉందని ప్రసిద్ధ ధ్యాన గురువు రఘునాథ్ గురూజీ అన్నారు. 'ఆధ్యాత్మికతలో శాస్త్ర శోధన' అనే సిరీస్‌లో ఈ మేరకు వెల్లడించారు. ఇది భారతీయ తత్వశాస్త్రం, విజ్ఞానం ఎంత అభివృద్ధి చెందాయో రుజువు చేస్తుందని చెప్పారు. వేల సంవత్సరాల క్రితం మన భారతీయ తత్వశాస్త్రం, విజ్ఞానం ఎంత ఆధునికంగా ఉండేవో.. మన పూర్వీకులు ఎంత ప్రగతిశీలంగా, చైతన్యవంతంగా, జ్ఞానవంతంగా ఉన్నారో తెలిపారు. ఈ క్రమంలో మహా కుంభమేళాకు మతపరమైన, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత మాత్రమే కాకుండా శాస్త్రీయ ప్రాముఖ్యత కూడా ఉందని ధ్యానగురు రఘునాథ్ గురూజీ వివరించారు. మన ఋషులు, సాధువులు చాలా విద్యావంతులని, శాస్త్రీయ దృక్పథం కలిగి ఉన్నారని చెప్పారు. దేవతలు, రాక్షసుల మధ్య జరిగిన సముద్ర మథనం నుంచి అమృత కలశం ఉద్భవించిందని నమ్ముతున్నట్లు చెప్పారు. దీనిని పొందడానికి దేవతలు, రాక్షసుల మధ్య పన్నెండు రోజుల పాటు భీకర యుద్ధం జరిగిందని, అదే సమయంలో, నాలుగు చుక్కల అమృతం భూమిపై పడిందని అవే ప్రయాగ్‌రాజ్, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్ ప్రదేశాలుగా ఉద్భవించాయని అన్నారు. దేవతలు 12 రోజులు.. భూమి 12 సంవత్సరాలకు సమానమని రఘునాథ్ గురూజీ అన్నారు. సూర్యుడు, భూమి, చంద్రుడు, బృహస్పతి అనే నాలుగు గ్రహాలు ఒక ప్రత్యేక సంయోగంలో వచ్చినప్పుడు, జనవరి 3న సూర్యుడు భూమికి దగ్గరగా వస్తాడు. దీనితో పాటు, 14వ తేదీన, మకర సంక్రాంతి రోజు సూర్యుడు ఉత్తరాయణంలోకి చేరతాడు. ఒక ప్రత్యేక యాదృచ్ఛికం కారణంగా పౌష పూర్ణిమ రోజున బృహస్పతి కుంభ రాశిలోకి ప్రవేశిస్తాడు. పౌర్ణమి నాడు బృహస్పతి కుంభ రాశిలోకి వస్తారని చెప్పాడు. ఈ క్రమంలో సూర్యుడు ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి సౌరచక్రాన్ని పూర్తి చేస్తాడు. సూర్యుడు ఉత్తర ధ్రువం నుంచి దక్షిణ ధ్రువానికి తిరిగేటప్పుడు, భూమి వాతావరణం సూర్యుని అయస్కాంత క్షేత్రం ద్వారా ప్రభావితమవుతుంది. ఈ అయస్కాంత క్షేత్రం భూమిపై నివసించే జీవులు, మానవులకు అపారమైన సానుకూల శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. సౌరచక్రం కారణంగా..సౌరచక్ర సమయం కూడా కుంభ రాశితో ముడిపడి ఉందని రఘునాథ్ గురూజీ వివరించారు. వాతావరణంలో ఆక్సిజన్ అణువుల సాంద్రత ఎక్కువగా ఉండే చల్లని రోజులు ఉంటాయన్నారు. ఆ సమయంలో వాతావరణం, నీటిలోనూ ఆక్సిజన్ పరిమాణం ఎక్కువగా ఉంటుంది. ఈ ఆక్సిజన్ అణువులు పవిత్ర గంగా నది, యమునా నది, సరస్వతి నది సంగమం వద్ద కలిసినప్పుడు, నీటిలో కరిగిన ఆక్సిజన్ పరిమాణం పెరుగుతుంది. ఈ శాస్త్రీయ కారణాన్ని దృష్టిలో ఉంచుకుని మన ఋషులు కుంభమేళా సంప్రదాయాన్ని అభివృద్ధి చేసి ఉంటారని భావిస్తున్నట్లు స్వామిజీ వెల్లడించారు.

# యూఎస్‌లో కార్చిచ్చు... భారతీయుల పాట్లు ఇవే!



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికాలోని లాస్ ఏంజెలెస్ లో చెలరేగిన కార్చిచ్చు ఊహించని నష్టాన్ని కలిగిస్తుందని అంటున్నారు. %దీఎ: ుబజుఖుఎఅ ఐవంఎ ఎ 11 జీుఅ 2025 2:00ూవీ% అమెరికాలోని లాస్ ఏంజెలెస్ లో చెలరేగిన కార్చిచ్చు ఊహించని నష్టాన్ని కలిగిస్తుందని అంటున్నారు. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో అన్నట్లుగా లక్షల కోట్ల నష్టాన్ని కలిగించిందని చెబుతున్నారు. వేల కట్టడాలూ బూడిదవ్వగా.. లక్షల మంది ప్రజలు తట్టా బుట్టా సర్దుకుని సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ఈ సమయంలో భారతీయ సంతతి ప్రజలు స్పందిస్తున్నారు. లాస్ ఏంజెలెస్ ప్రాంతంలో చెలరేగిన కార్చిచ్చు తీవ్ర వినాశనాన్ని కలిగిస్తుందని అంటున్నారు. ఈ కార్చిచ్చుతో ఇప్పటివరకూ పదిమంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 10 వేల కట్టడాలు మంటల్లో కాలి బూడిదయ్యాయి. కార్చిచ్చు కారణంగా సంభవించిన ఆస్తినష్టం విలువ సుమారు 150 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.12 లక్షల కోట్లు) కు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. మరోపక్క.. సుమారు మూడున్నర లక్షల మంది తమ ఇళ్లను ఖాళీ చేయగా.. వేల ఎకరాల్లో మంటలు విధ్వంసం సృష్టించాయి. ఈ సమయంలో మంటలను అదుపు చేయడం అగ్నిమాపక దళాలకు శక్తికి మించిన పనిగా మారిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో లాస్ ఏంజెలెస్ లో ఆఫీసులు, స్కూల్స్ కు సెలవులు ప్రకటించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాలిఫోర్నియాలోని భయానక అనుభవాలను పంచుకుంటున్నారు భారతీయ అమెరికన్లు. ఈ సందర్భంగా స్పందించిన భారతీయ సంతతికి చెందిన మొయిరా శౌరీ ఈ దృశ్యాన్ని సంపూర్ణ వినాశనంగా అభివర్ణించారు. ఆమె ఫ్యామిలీ లాస్ ఏంజెలిస్ లోని డౌన్ టౌన్ హోటల్ ను బలవంతంగా ఖాళీ చేయాల్సి వచ్చినట్లు తెలిపారు.. పరిస్థితులు తారు మారైనట్లు వెల్లడించారని అంటున్నారు! ఒకప్పుడు కుబేరుల కాలనీగా, సెలబ్రెటీల స్ట్రీట్ గా ఉంటూ సంపదతో తులతూగిన లాస్ ఏంజెలెస్ నగరం నేడు మరుభూమిని తలపిస్తోందనే కామెంట్లు ఈ సందర్భంగా వినిపిస్తున్నాయి. ఇక్కడ ఎగసిపడుతున్న మంటలు, పొగ.. అంతరిక్షంలోని ఉగ్రహాలకూ కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

# కేరళలో అమానవీయ ఘటన... 18 ఏళ్ల అథ్లెట్ పై 60 మంది దారుణం!



**న్యూఢిల్లీ-నవభూమి:** కేరళలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. సభ్య సమాజం తలదించుకునే ఘటన తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. ఓ 18 ఏళ్ల అథ్లెట్ పై సుమారు 60 మందికి పైగా వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడగా.. వారిలో ఆమె భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన కోచ్ లు, సహకరించాల్సిన తోటి ఆటగాళ్లు కూడా పలు మార్లు ఈ పనికి పాల్పడ్డారని ఆమె వెల్లడించారని తెలుస్తోంది! ఓ అమానవీయ ఘటన కేరళలో వెలుగు చూసింది. ఇందులో భాగంగా.. ఓ 18 ఏళ్ల అథ్లెట్ పై సుమారు 60 మందికి పైగా వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఘటన తెరపైకి వచ్చింది. తన 13వ ఏట నుంచే ఈ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పిన ఆ యువతి.. చివరకు ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు తన ఆవేదనను పంచుకోవడంతో ఈ అమానుషం బయట కొచ్చింది. ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో పలు దారుణమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని అంటున్నారు. ఇందులో భాగంగా.. బాధితురాలు 13 ఏళ్ల ప్రాయంలోనే తనపై అత్యాచారం జరిగిందని తన ఫిర్యాదులో పేర్కొంది. ఆ సమయంలో తన పక్కింట్లో ఉన్న ఓ వ్యక్తి తనను కొండల ప్రాంతానికి తీసుకెళ్లాడని.. ఆ సమయంలో అతడితో పాటు అతని స్నేహితులతో కలిసి అత్యాచారానికి ఒడిగట్టాడని వాపోయింది. ఈ క్రమంలో తనపై పలువురు కోచ్‌లు, తోటి ఆటగాళ్లు కూడా పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపిందని చెబుతున్నారు. అయితే.. ఇంత జరిగినా భయంతోనే ఇన్నాళ్లూ ఈ విషయం బయట పెట్టలేదని ఆమె పేర్కొంది. ఈ విషయం తీవ్ర సంచలనంగా మారింది. ఈ సమయంలో పథనందిట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సమయంలో సుమారు 62 మంది అనుమానితులను గుర్తించగా.. వీరిలో దాదాపు 40 మందిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. వీరిలో ఐదుగురు నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో బాధితురాలిని షెల్టర్ హోం కు తెరలించినట్లు చెబుతున్నారు.

# ఆడ శవాలను అఘోరాలు ఏం చేస్తున్నారో చూడండి..



**న్యూఢిల్లీ-నవభూమి:** మహా కుంభమేళ.. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక పండుగ. కోట్లాది హిందువులు హాజరయ్యే మహా వేడుక. పరమ శివుని భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలే పవిత్ర కార్యక్రమం. సాధారణ భక్తులతో పాటు సాధువులు, సన్యాసులు ఈ వేడుకకు హాజరవుతారు. ఈ నెల 13వ తేదీ నుంచి 45 రోజులపాటు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో, త్రివేణి సంగమంలో మహా కుంభమేళా కొనసాగుతుంది. ప్రతిసారి ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది అఘోరాలు . ఒంటిపై నూలుపోగు కూడా ధరించని వీరు హిమాలయాల్లో నిత్యం కఠోర సాధనలో ఉంటారు. కుంభమేళా సమయంలో మాత్రమే ఇలా బయటకు వస్తుంటారు. వీరి పూజలు, క్రతువులు చాలా భిన్నంగా ఉంటాయని ఆధ్యాత్మికవేత్తలు చెబుతుంటారు. అందులో అత్యంత ఆసక్తికరమైనది.. సగటు మానవుడిని భయకంపితులను చేసేది శవాలతో సంబంధాలు. అఘోరాలు శివుడికి పరమ భక్తులు. వీరి పూజలు, ఆచారాలు సాధారణ భక్తులతో పోలిస్తే చాలా భిన్నంగా ఉంటాయి. వీరు నిత్యం శ్మశానంలోని బూడిదను ఒంటికి రాసుకుంటారు. అక్కడ ఉండే శవాలపైనే కూర్చొని భోజనం చేస్తుంటారు. వాటిపైనే ధ్యానం చేస్తుంటారు. ఆకలేసినప్పుడు శవం నుంచి కొన్ని భాగాలను పీక్కుని తింటారు. శివుడి రూపాల్లో అఘోర ఒకటి. ఆయన్ని పరవశింపజేసేందుకే అఘోరాలు శవాలతో సంబంధాలు కొనసాగిస్తారని ఆధ్యాత్మికవేత్తల వాదన. కొంతమంది శవాలతో సంభోగం సైతం చేస్తారు. శివుణ్ని చేరుకోవడం కోసం చేసే సాధనలో ఇదొక భాగమని వారి విశ్వాసం. ఆ ఆది దేవుణ్ని ప్రసన్నం చేసుకునేందుకు అంతకు మించిన సాధన లేదని వారు చెబుతుంటారు.

తంత్ర విద్యలు..అఘోరాలు తంత్ర విద్యలను సాధన చేస్తుంటారు. ఈ క్రమంలో శవాలతో కొన్ని క్రతువులు నిర్వహిస్తుంటారు. దీనివల్ల వారిలో భయం పోతుందని నమ్ముతారు. సాధారణంగా సాధువులు, సన్యాసులు బ్రహ్మచర్యాన్ని పాటిస్తుంటారు. కానీ, వీరు మాత్రం లైంగిక కార్యక్రమాల్లో పాల్గొంటారు, అది కూడా శవాలతో. కొంతమంది మనుషులతోనూ ఏకాంతంగా గడుపుతారు. ఇంకొందరు గంజాయి సేవిస్తుంటారు. ఆల్కహాల్ తాగుతారు. ఇవన్నీ వారి సాధనలో భాగమేనని అంటారు. శివుడి ధ్యానంలో ఉన్న తమకు ఈ ప్రపంచంలోనే ఏ పనీ అపవిత్రంగా కనిపించదని వాదిస్తుంటారు. తమకు పుట్టుక, చావు ఒకటేనని చెబుతుంటారు. అందుకే శవాలతో సంబంధాలు కొనసాగిస్తామని వివరిస్తున్నారు. పరమశివుణ్ని చేరుకునేందుకు తాము అనుసరిస్తున్న మార్గాన్ని తెలియజేయడం కోసమే అఘోరాలు మహా కుంభమేళాకు వస్తుంటారు. దీన్ని వారొక అవకాశంగా ఉపయోగించుకుంటారు. సాధారణ భక్తులంతా పవిత్ర స్నానమాచరిస్తుంటే.. వీరు మాత్రం శ్మశానాల్లో సాధనలు చేస్తుంటారు. కాలుతున్న శవాల పక్కన కూర్చొని ధ్యానంలో మునుగుతారు. పుర్రెలను మెడలో ధరించి తపస్సు చేస్తుంటారు. ఇలా సమాజ ఆచార, వ్యవహారాలకు భిన్నంగా ఉంటూ తమ విధానాన్ని భక్తుల ముందు ప్రదర్శిస్తారు. భవబంధాలు, భౌతిక ప్రపంచాన్ని వీడి ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని సందేశమిస్తుంటారు.

- గంగ, యమున, సరస్వతి నదుల త్రివేణి సంగమంగా భావించే ప్రయాగ్‌రాజ్ దీనికి వేదికగా నిలుస్తోంది.
- ఈ కుంభమేళాలో ప్రధానమైనది పవిత్ర నదీ స్నానం.
- దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ కళల్ని ప్రదర్శిస్తుంటారు. దీంతో ఇది కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగానే కాకుండా.. సాంస్కృతిక ఉత్సవంగానూ నిలుస్తుంది.
- ప్రతి 12 ఏళ్లకోసారి మహా కుంభమేళా 45 రోజుల పాటు జరుగుతుంది. నాలుగేళ్లకోసారి హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్, ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాలు జరుగుతాయి.

## ఈసారి పొత్తుల్లేవు, సోలోగానే పోటీ



**ముంబై:-నవభూమి:** 'ఇండియా' కూటమిలో ఉద్రికతల వేళ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి శివసేన కీలక ప్రకటన చేసింది. ఈ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ శనివారంనాడు ప్రకటించారు. ఇదే విషయాన్ని నాగపూర్ పార్టీ చీఫ్ ప్రమోద్ మన్మోడేతో ఇప్పుడే చర్చించినట్టు చెప్పారు.'ముంబై, నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేము సొంతంగానే పోటీ చేస్తున్నాం. ఏది జరిగితే అది జరుగుతుంది. మేము మా అంతగా మేమే పోటీకి వెళ్లాలని నిశ్చయించుకున్నాం. నాగపూర్‌లో సొంతంగానే పోటీ చేస్తాం. ఉద్ధవ్ థాకరే సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇప్పుడే సిటీ శివసేన చీఫ్ ప్రమోద్ మన్మోడేతో దీనిపై చర్చించా" అని మీడియాతో మాట్లాడుతూ రౌత్ చెప్పారు.లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల కారణంగా పార్టీ కార్యకర్తలకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాలేదని, ఆ ప్రభావం పార్టీపై, ప్రధానంగా పార్టీ ఎదుగుదలపై పడిందని రౌత్ అన్నారు. ఆ దృష్ట్యా మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పరిషత్, నాగపూర్ పంచాయతీ ఎన్నికల్లో సొంతంగానో పోటీ చేసి పార్టీని పటిష్టం చేయాలనుకుంటున్నట్టు చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం 'ఇండియా' కూటమి ఏర్పాటు చేసిన మాట నిజమని, అయితే ఎన్నికలు పూర్తయిన తర్వాత కూటమి ఒక్కసారి కూడా సమావేశం కాలేదని రౌత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి సమావేశానికి పిలుపునివ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు. 'ఇండియా' కూటమి ప్రస్తుతం పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. కూటమిలో భాగస్వాములై కాంగ్రెస్, ఆప్ ఇప్పుడు ప్రత్యర్థులుగా ఫిబ్రవరి 5న జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తలబడుతున్నాయి. దీనికితోడు కూటమిలో భాగస్వాములుగా ఉన్న అఖిలేష్ యాదవ్ సమాజ్‌వాదీ పార్టీ, మమతా బెనర్జీ టీఎంసీ బహిరంగంగానే ఢిల్లీ ఎన్నికల్లో 'ఆప్'కు మద్దతు ప్రకటించాయి.

## రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు.. పవార్ వ్యాఖ్యలపై సీఎం




**ముంబై:-నవభూమి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కారణమంటూ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ చేసిన వ్యాఖ్యలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ స్పందించారు. లోక్‌సభ ఎన్నికల్లో 'మహా వికాస్ అఘాడి' చేసిన తప్పుడు ప్రచారానికి వ్యతిరేకంగా జాతీయ శక్తులన్నీ ఏకతాటిపైకి తీసుకురావడంలో ఆర్ఎస్ఎస్ కీలక పాత్ర పోషించిందని అన్నారు."మహారాష్ట్ర ఎన్నికల్లో అరాచకవాదవాద శక్తులకు వ్యతిరేకంగా జాతీయ శక్తులు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని ఆర్ఎస్ఎస్ విచార్ పరివార్‌కు మేము విజ్ఞప్తి చేశాం. ఆర్ఎస్ఎస్ విచార్ పరివార్ అందించిన సహకారంతో మహా వికాస్ అఘాడి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాం. దీంతో లోక్‌సభ ఎన్నికలకు భిన్నమైన ఫలితాలను అసెంబ్లీ ఎన్నికల్లో రాబట్టాం" అని నాగపూర్‌లో జరిగిన ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత విలాస్ ఫడ్నవిస్ స్మారక అవార్డు కార్యక్రమంలో ఫడ్నవిస్ పేర్కొన్నారు. తప్పుడు ప్రచారంతో లోక్‌సభ ఎన్నికల్లో సక్సెస్ కావడంతో 'మహా వికాస్ అఘాడి' మితిమీరిన ఆత్మవిశ్వాసంతో వ్యవహరించినందని ఫడ్నవిస్ అన్నారు. ఆర్ఎస్ఎస్‌పై శరద్ పవార్ పొగడ్తలకు స్పందిస్తూ, పవార్ చాలా స్మార్ట్ అని, ఒక్కోసారి మన పోటీదారుల్ని కూడా ప్రశంసించాల్సి వస్తుందని, అందుకే ఆయన ఆర్ఎస్ఎస్‌ను ప్రశంసించి ఉండొచ్చని అన్నారు. శరద్ పవార్ ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్‌కు నిబద్ధత కలిగిన కార్యకర్తలున్నారని, సంస్థ సిద్ధాంతాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటరని అన్నారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 288 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 132 సీట్లు గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది.

## సీజనల్ వ్యాధులపై పరిశోధనకు ప్రత్యేక ల్యాబ్

**బెంగళూరు:-నవభూమి:** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) దక్షిణభారత్‌లో తొలి సీజనల్ వ్యాధుల పరిశోధనల కోసం ప్రత్యేక ల్యాబ్ (ఐఆర్‌డీఎల్ఎస్)ను ప్రారంభించడం హర్షణీయమని రాష్ట్ర వైద్యవిద్యా శాఖా మంత్రి శరణప్రకాష్ పాటిల్ అభిప్రాయపడ్డారు. ప్రత్యేక ల్యాబ్‌ను బెంగళూరు మెడికల్ కళాశాలలో ఆరంభించేలా ఎంపిక చేశారని శుక్రవారం ప్రకటించారు. దక్షిణభారత దేశంలో తొలిసారిగా ఇటువంటి కేంద్రం బెంగళూరులో ప్రారంభం కానుందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇ.కేంద్ర ప్రభుత్వం పలు రాష్ట్రాలకు చెందిన మెడికల్ కళాశాలలో సీజనల్ వ్యాధుల పరిశోధనలు, రోగనిర్ధారణలకు అనుబంధంగా ప్రత్యేక ల్యాబ్‌లను మంజూరు చేస్తోంది. బ్యాక్టీరియాలజీ, మైకాలజీ, ప్యారాసిటాలజీలకు సంబంధించి వైరస్ పరిశోధనలు, రోగనిర్ధారణ ప్రయోగాలయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. రోగాల నిర్ధారణకు పరిశోధనల పెంపునకు అనుకూలం కానుందన్నారు. మన సామర్థ్యాన్ని అభివృద్ధి పెంచుకునేందుకు వీలు కల్పించినట్లు అవుతుందన్నారు.

# ఇంటికి వచ్చిన అభిమానులకు భోజనం పెట్టి పంపించిన రామ్ చరణ్..





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్ బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి రోజే రూ.186 కోట్ల వసూళ్లను రాబట్టి రికార్డు సృష్టించింది.అయితే ఈ సినిమా ఇంతటి విజయం సాధించిన సందర్భంగా మెగా అభిమానులంతా కలిసి రామ్ చరణ్ ఇంటికి పోటెత్తారు. అభిమానుల రాకతో మెగా కంపౌండ్ మొత్తం సందడి సందడిగా మారింది. రామ్ చరణ్ కూడా తన భవనం పైన నుంచి అభిమానులను పలకరించాడు. అయితే ఎంతోదూరం నుంచి వచ్చిన అభిమానుల కోసం రామ్ చరణ్ భోజనం ఏర్పాటు చేశాడు. అభిమానులకు ఏం కావాలో దగ్గరుండి చూసుకోమని రామ్ చరణ్ తన సిబ్బందికి చెప్పినట్లు తెలుస్తుంది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.





# బాధలోనూ ఫన్ ఉంటుంది : సమంత

స్టార్ హీరోయిన్‌సమంత గత ఏడాది మయో సైటిస్ వ్యాధి కారణంగా చాలా బాధ పడ్డ విషయం తెల్సిందే. ఏకంగా ఏడాది కాలం పాటు ఆమె షూటింగ్స్‌కి దూరంగా ఉంది. ఆమె నటించిన సినిమాలు ఈ మధ్య కాలంలో పెద్దగా రావడం లేదు. చాలా కాలం క్రితమే నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 2024లో ప్రేక్షకులను పెద్దగా ఎంటర్‌టైన్ చేయని సమంత 2025లో మాత్రం రెండు మూడు సినిమాలతో రావాలని చాలా పట్టుదలతో ఉంది. ఇప్పటికే ఆమె కొన్ని సినిమాలు కమిట్ అయ్యి షూటింగ్స్ సైతం చేస్తుంది. కానీ ఆమెను వరుసగా అనారోగ్య సమస్యలు వేధిస్తున్న కారణంగా ఈ ఏడాదిలో ఆమె అనుకున్న టార్గెట్ రీచ్ అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హీరోయిన్‌గా సమంతకు మంచి డిమాండ్ ఉంది. అయినా ఆమె వరుస సినిమాలు చేయడం లేదు. లేడీ ఓరియంటెడ్ సినిమాలను ఆచితూచి ఎంపిక చేసుకుంటుంది. వెబ్ సిరీస్‌లపై ఆసక్తి ఎక్కువగా చూపిస్తుంది. తాజాగా ఈమె చికెన్ గున్యా సమస్యతో బాధ పడుతున్నట్లు చెప్పుకొచ్చింది. మెల్ల మెల్లగా ఆ జబ్బు నుంచి సమంత బయట పడుతోంది. ఆ విషయాన్ని స్వయంగా సమంత చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఎప్పటిలాగే తన హెల్త్ అప్‌డేట్‌ను ఇచ్చిన సమంత చికెన్ గున్యా నుంచి కోలుకోవడం కోసం వర్కౌట్‌లు చేస్తున్నట్లు చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తాను చికెన్ గున్యాకి సంబంధించిన చికిత్స తీసుకుంటూ వర్కౌట్‌లు చేస్తున్నాను అంది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్ల నొప్పులను పోగొట్టుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నంలోనూ ఫన్ ఉంది అంటూ ఈమోజీలను షేర్ చేసింది. విపరీతమైన ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులతో బాధ పడుతున్న సమంత తన బాధను చూపించే విధంగా ఈమోజీలను షేర్ చేసింది. బాధలోనూ జిమ్‌లో సమంత వర్కౌట్‌లు చేస్తుందట. చికెన్ గున్యా వల్ల వచ్చే తీవ్రమైన నొప్పులను పోగొట్టుకోవాలి అంటే ఇలాంటి వర్కౌట్‌లు చేయాలి అంటూ కొందరు సమంతకు సలహాలు ఇస్తున్నారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలను తన డైట్, తన వర్కౌట్‌లతో పోగొట్టుకున్న సమంతకు ఈ చికెన్ గున్యా కీళ్ల నొప్పులు పెద్ద సమస్య కాకపోవచ్చు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ సమంత నటించి 'సిటాడెల్' వెబ్ సిరీస్‌కి మంచి స్పందన లభించింది. ప్రస్తుతం మా ఇంటి బంగారం అనే సినిమాలో సమంత నటించేందుకు రెడీ అవుతుంది. అంతే కాకుండా సమంతతో ఒక వెబ్ సిరీస్‌కు ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ప్లాన్ చేస్తున్నాడు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి అంటూ బాలీవుడ్ మీడియాలో ఆ మధ్య కథనాలు వచ్చాయి. సమంత కోలీవుడ్, టాలీవుడ్‌లో సినిమా ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరిస్తుందని తెలుస్తోంది. ముందు ముందు ఆమె నుంచి కేవలం హిందీ సినిమాలు, సిరీస్‌లు మాత్రమే వస్తాయేమో అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాగ చైతన్య నుంచి విడి పోయిన తర్వాత మెల్ల మెల్లగా టాలీవుడ్‌కి దూరం అవుతూ వస్తుంది. మంచి డిమాండ్ ఉన్నా సినిమాల్లో నటించేందుకు ఆసక్తి చూపడం లేదు.

# స్కాట్లాండ్‌లో సామాన్యుడిగా ఎన్టీఆర్



సినిమా స్టార్స్ జనాల్లోకి వెళ్లాలి అనుకున్నా వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా ద్వారా ఎంతో కొంత పాపులారిటీ వచ్చిన వారు రోడ్డు మీద కనిపిస్తే సెల్ఫీ అంటూ మీద పడి పోతున్నారు. ఇక సినిమా స్టార్స్ వస్తున్నారు అంటే వందల మంది జనాలు గుమ్మికూడుతూ ఉంటారు. అందుకే ఇండస్ట్రీకి చెందిన వారు సాధారణంగా బయటకు వెళ్లాలి అనుకోరు. ఒక వేళ వెళ్లినా మాస్క్ ధరించి బయటకు వెళ్తారు. ఎవరూ గుర్తు పట్టకుండా బయట తిరుగుతారు. కొందరు రాత్రి సమయంలో తిరగడం మనం చూస్తూ ఉంటాం. అయితే ఎన్టీఆర్ తాజాగా వందలాది మంది జనాలు తిరుగుతున్న రోడ్డు మీద కనిపించి ఆశ్చర్యపరిచాడు. ఎన్టీఆర్ రోడ్డు మీద తిరుగుతున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినీ ప్రముఖులు రోడ్ల మీద తిరుగుతున్నారు అంటే అది కచ్చితంగా విదేశాల్లో అయ్యి ఉంటుంది. ఔను ఎన్టీఆర్ సైతం విదేశాల్లో రోడ్డు మీద తిరుగుతున్న సమయంలోనే ఈ వీడియో తీయడం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే స్కాట్లాండ్‌కు చెందిన ఒక సోషల్ మీడియా ఇన్ఫ్యూలెన్సర్ తీసిన వీడియోలో ఎన్టీఆర్ కనిపించాడు. అతడు తెలియకుండా తీసిన ఆ వీడియోలో ఎన్టీఆర్ కనిపించడంతో చాలా మంది అతడికి మెసేజ్ చేశారట. ఆర్ఆర్ఆర్ వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సినిమాలో నటించిన స్టార్ అంటూ అతడు ఎన్టీఆర్‌ని గుర్తించాడు. స్కాట్లాండ్‌లోని ఎడిన్‌బర్గ్ క్రిస్మస్ మార్కెట్ అందాలను చిత్రీకరిస్తున్న సమయంలో సామాన్యులతో కలిసి సామాన్యుడిగా ఎన్టీఆర్ నడుస్తూ వెళ్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవుతోంది. ఎన్టీఆర్ అంత మంది జనాల్లో సింపుల్‌గా అలా నడుచుకుంటూ రావడం మనం సినిమాల్లో మాత్రమే చూస్తాం. కానీ సాధారణ జనాల్లో అలా ఎన్టీఆర్ నడుచుకుంటూ వస్తున్న వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఎన్టీఆర్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్, అరవింద సమేత, దేవర సినిమాలతో విజయాలను సొంతం చేసుకున్న ఎన్టీఆర్ పాన్ ఇండియా రేంజ్‌ను దాటి గుర్తింపు దక్కించుకున్నాడు. ఈ నెల చివరి వారం నుంచి ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సినిమాను కర్ణాటకలో మొదలు పెట్టబోతున్నారు. డ్రాగన్ అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ దాదాపుగా పూర్తి అయ్యాయని, త్వరలో షూటింగ్ ప్రారంభించబోతున్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు పేర్కొన్నారు. 2026 జనవరిలోనే సినిమాను విడుదల చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లుగా ప్రశాంత్ నీల్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. జనవరిలో మిస్ అయితే 2026 సమ్మర్ వరకు ఎన్టీఆర్ – నీల్ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# మోక్షజ్ఞ ఎంట్రీ డిలే...ఇప్పటికే తొమ్మిదేళ్లు వృధా!

అన్ని అనుకున్నట్లు జరిగితే నందమూరి వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ ఇప్పటికే జరిగిపోవాలి. కానీ ఇంత వరకూ ఆ ఛాన్స్ లేకుండా పోయింది. ప్రశాంత్ వర్మ ప్రాజెక్ట్‌తో మోక్షజ్ఞ లాంచ్ అవ్వాలి. డిసెంబర్‌లో ముహూర్తం కూడా పెట్టారు. కానీ చివరి నిమిషంలో అది కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలో మోక్షజ్ఞ ఎంట్రీపై రకరకరకాల కథనాలు అంతే ఆసక్తిని రేకెత్తించాయి. డెబ్యూ కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ చేతుల్లోకి వెళ్లిందని , మరికొంత మంది బాలయ్య ఆదిత్య 999 మ్యాక్స్ తో తనయుడిని లాంచ్ చేస్తారనే ప్రచారం పెద్ద ఎత్తున జరిగింది.



ఆదిత్య 999స్టోరీ కూడా ఇప్పటికే బాలయ్య సిద్దం చేసి పెట్టారు. ఆ కథని తానే డైరెక్ట్ చేస్తానని కూడా ప్రకటించారు. మరి అదైనా జరుగుతుందా? అంటే అక్కడా క్లారిటీ లేదు. బాలయ్య వేర్వేరు సినిమాలతో బిజీ అవుతున్నారు తప్ప తనయుడి ఎంట్రీ విషయంలో క్లారిటీ ఇవ్వడం లేదు. అటు నాగ్ అశ్విన్ నుంచి కూడా ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. ఆయన కల్కి రెండవ భాగం పనుల్లో బిజీగా ఉన్నారు. మరో వైపు ప్రశాంత్ వర్మ అన్ని రెడీ చేసుకున్నా? అతన్ని హెూల్డ్ లో పెట్టారు. ఇలా మోక్షజ్ఞ ఎంట్రీపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. మరి కొత్త ఏడాదిలోనైనా లాంచ్ చేస్తారా? అంటే దానిపైనా క్లారిటీ లేదు. దీంతో మోక్షజ్ఞ చిత్రంపై అసలేం జరుగుతుంది అన్నది అర్ధం కాని పరిస్థితుల్లోకి దారి తీస్తుంది. మోక్షజ్ఞ మాత్రం ఇప్పటికే అమెరికాలో యాక్టింగ్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని సిద్దంగా ఉన్నాడు. చదువులు కూడా పూర్తి చేసాడు. ప్రస్తుతం అతడి వయసు 30 ఏళ్లు. అంటే ఎంట్రీ ఇప్పటికే బాగా ఆలస్యమైనట్లే లెక్క. స్టార్ కిడ్స్ అంతా 21లో నే లాంచ్ అయిపోతున్నారు. సక్సెస్ అయితే 30 ఏళ్లు వచ్చేసరికి తొమ్మిదేళ్లకు సీనియర్‌గా మారిపోతున్నారు. ఆ రకంగా చూసుకుంటే మోక్షజ్ఞ చాలా ఎక్స్ పీరియన్స్ కోల్పోయినట్లే. 30 ఏళ్లకు లాంచ్ అయితే అతడికి స్టార్ డమ్ రావడానికి ఎలా లేదన్నా నాలుగైదేళు పడుతుంది. అదీ చేసిన సినిమాలన్నీ వరుసగా సక్సెస్ అయితే ...ఫెయిలైతే పరిస్థితి అఖిల్ లా మారిపోతుంది.

# సంక్రాంతికి వస్తున్నాం: బుకింగ్స్‌తో హీటెక్కించేలా..



సంక్రాంతి పండుగ సీజన్‌లో పర్ఫెక్ట్ గా ఫ్యామిలీ ప్రేక్షకులను అలరించేందుకు తెరకెక్కిన సినిమా సంక్రాంతికి వస్తున్నాం. ఇప్పటికే గేమ్ ఛేంజర్ హడావుడి మొదలయ్యింది. కానీ సినిమాకు అనుకున్నంత టాక్ రాలేదు. ఇక డాకు మరికొన్ని గంటల్లో రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా తరువాత జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం.. గ్రాండ్ గా రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమాపై క్రేజ్ ఊహించిన దానికంటే ఎక్కువగా కనిపిస్తోంది.అనిల్ రావిపూడి సక్సెస్ ట్రాక్ అలాగే వెంకటేష్ ఫ్యామిలీ సెంటిమెంట్ బాగా కలిసొచ్చే అవకాశం అయితే ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ ఒక్కొక్కటిగా ఓపెన్ అవుతుండగానే టిక్కెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి. సినిమాపై ఉన్న ఆసక్తి కారణంగా బుకింగ్స్ మొదలైనప్పటి నుండి థియేటర్లు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ఇప్పటివరకు పూర్తి స్థాయి బుకింగ్స్ ఓపెన్ కాకపోయినప్పటికీ, సినిమా హడావుడి అద్భుతంగా కొనసాగుతోంది. ముఖ్యంగా బుక్ మై షోలో గంటకు గంటకు సంక్రాంతికి వస్తున్నాం ట్రెండింగ్‌లో నిలుస్తుండటం విశేషం. ఇది ప్రేక్షకులు సినిమాను ఎంతగానో ఎదురు చూస్తున్నారనే అంశాన్ని స్పష్టంగా రుజువు చేస్తోంది. సినిమాపై ఉన్న ఈ క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని, థియేటర్ యజమానులు ఎక్కువ షోల ప్లాన్ చేయడానికి సిద్ధమవుతున్నారు. సంక్రాంతి పండుగ సీజన్ వినోదానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నందున, ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా పెద్ద సంఖ్యలో థియేటర్లకు వచ్చే అవకాశముంది. ఇంతకుముందు వెంకీ – అనిల్ సినిమాలకు వచ్చిన స్పందనను దృష్టిలో ఉంచుకుని, ఈ సినిమా భారీ వసూళ్ల సాధించే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రీ–రిలీజ్ బిజినెస్ కూడా సినిమాపై ఉన్న అంచనాలను సూచిస్తోంది. 50 కోట్ల కంటే తక్కువ బ్రేక్ ఈవెన్ తో ఈ సిమిమా మార్కెట్ లోకి రానుంది.

# టెస్టులకు రవీంద్ర జడేజా గుడ్‌బై చెప్పబోతున్నాడా..? ఇన్‌స్టాలో సంచలన పోస్ట్..!



**న్యూఢిల్లీ–నవభూమి:** టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్టులకు గుడ్‌బై చెప్పబోతున్నట్లు సమాచారం. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా చేసిన పోస్ట్‌ను బట్టి తెలుస్తున్నది. జడేజా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా టెస్ట్ జెర్సీని షేర్ చేశాడు. ఈ క్రమంలో క్రికెట్ నిపుణులతో పాటు అభిమానులు ఆల్‌రౌండ్ రిటైర్మెంట్ గురించి హింట్స్ ఇచ్చినట్లుగా పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా పలువురు యూజర్లు స్పందించారు. ఓ యూజర్ రిటైర్మెంట్‌కు సంకేతమా? అంటూ ప్రశ్నించగా.. మరొకరు శుభాకాంక్షలు తెలిపారు.గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత టీ20 క్రికెట్‌కు జడేజా రిటైర్మెంట్ ప్రకించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వన్డే, టెస్టుల్లో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చెత్త ఫామ్ కారణంగా విమర్శలు ఎదుర్కొన్నారు. వీరిద్దరంత కాకపోయినా జడేజాపై సైతం విమర్శలు వచ్చాయి. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌ను టీమిండియా 1–3 తేడాతో ఓటమిపాలైంది. ఆసిస్ పర్యటనలో జడేజా మూడు మ్యాచుల్లో కేవలం నాలుగు వికెట్ల తీశాడు. 27 సగటుతో 135 పరుగులు చేశాడు.సమాచారం మేరకు.. జడేజా ప్రదర్శనపై సైతం సెలెక్టర్లు దబుష్టి సారించారని.. సెలక్షన్ కమిటీతో బీసీసీఐ జడేజా భవిష్యత్‌పై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. జడేజా ఇకపై టెస్టుల్లో కొనసాగడం కష్టమేనని పలు మీడియా నివేదికలు పేర్కొంటున్నారు. భారత్ ఈ నెల 22 నుంచి ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచుల టీ20, మూడు వన్డేలు ఆడనున్నది. ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమవుతుంది. ఇంగ్లాండ్ సిరీస్‌తో పాటు చాంపియన్స్ ట్రోఫీకి సైతం జట్టును త్వరలోనే ప్రకటించనున్నారు.

# హిందీ భాషపై అశ్విన్ వ్యాఖ్యలు.. అన్నామలై ఏమన్నారంటే..?



**న్యూఢిల్లీ–నవభూమి:** తమిళనాడు రాష్ట్రంలో మరోసారి తమిళ్, హిందీ వివాదం తెరపైకి వచ్చింది. అందుకు కారణంగా క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలే. చెన్నైలోని ఓ కళాశాల ఈవెంట్‌కు హాజరైన అశ్విన్.. హిందీ జాతీయ భాష కాదని పేర్కొన్నారు. హిందీ కేవలం అధికారిక భాష మాత్రమే అని వ్యాఖ్యానించారు. క్రికెటర్ వ్యాఖ్యలు ప్రస్తుతం ఆ రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలను కొందరు తప్పుపడుతుండగా.. మరి కొందరు సమర్థిస్తున్నారు.ఇక ఈ వ్యాఖ్యలపై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కె.అన్నామలై స్పందించారు. హిందీ భాషపై అశ్విన్ చేసిన వ్యాఖ్యలను సమర్థించారు. అశ్విన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించాలని అన్నామలైని మీడియా కోరగా.. 'అశ్విన్ చెప్పింది కరెక్ట్. హిందీ జాతీయ భాష కాదు. హిందీ అనేది కేవలం లింక్ లాంగ్వేజ్ మాత్రమే' అని అన్నామలై స్పష్టం చేశారు. హిందీపై అశ్విన్ చేసిన వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నట్లు తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై పేర్కొనడం ఇప్పుడు మరింత చర్చకు దారి తీస్తోంది.

# కేఎల్ రాహుల్ సెలక్షన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టిన బీసీసీఐ కమిటీ



**ముంబై–నవభూమి:** ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన టెస్టు సిరీస్‌లో అత్యధిక రన్స్ చేసిన మూడవ ఇండియన్ బ్యాటర్‌గా కేఎల్ రాహుల్ నిలిచాడు. అతను 30.66 సగటుతో 10 ఇన్నింగ్స్‌లో 276 రన్స్ చేశాడు. అయితే ఫిబ్రవరిలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీపై కన్నేసిన రాహుల్.. త్వరలో ఇంగ్లండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు దూరంగా ఉండాలని భావించాడు. దీని కోసం అతను రెస్ట్ కోసం బీసీసీఐ నుంచి అనుమతి కూడా తీసుకున్నాడు. కానీ తాజా సమాచారం ప్రకారం.. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు రాహుల్ అందుబాటులో ఉండే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ.. కేఎల్ రాహుల్‌పై దృష్టి పెట్టింది. నిజానికి తొలుత రాహుల్‌కు రెస్ట్ ఇవ్వాలని భావించినా.. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండాలన్న అభిప్రాయాన్ని బీసీసీఐ వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లండ్‌తో సిరీస్ ఆడితే, ఆ మెగా టోర్నీకి మ్యాచ్ ప్రాక్టీస్ అవుతుందని బీసీసీఐ వర్గాలు పేర్కొంటున్నాయి. వికెట్ కీపర్ స్థానం కోసం రిషబ్ పంత్, సంజూ శాంసన్‌తో పాటు కేఎల్ రాహుల్ కూడా పోటీలో ఉన్నాడు. చాంపియన్స్ ట్రోఫీకి రాహుల్‌ను ఎంపిక చేయాలనుకున్న బీసీసీఐ.. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లోనూ ఆడాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. చాంపియన్స్ ట్రోఫీకి వెళ్లే జట్టు వివరాలను కూడా ప్రకటించేందుకు ఐసీసీ నుంచి మరింత సమయాన్ని బీసీసీఐ కోరినట్లు తెలుస్తోంది.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**